

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 07 | సంచిక 110 | ఎడిటర్ : బరిగెల శివ | శనివారం 21, మార్చి 2026 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్





డాక్టర్ బరిగెల శివ
జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

# పొత్తులు భలే చిత్తులు !

● రాజకీయ పొత్తులతో పీఠాలు ఎక్కుతున్నారు ● సీఎం రేవంత్ రెడ్డి రాజకీయమంతా పొత్తుల ప్రస్థానమే ● రాజకీయ స్వలాభం కోసం పార్టీలు మారడం అసహ్యం ● ఏ నాయకుడైనా లాభం ఉంటేనే పార్టీలు మారేది ● కాంగ్రెస్లో సీనియర్లకు దక్కని అవకాశం రేవంతుకు దక్కింది ● పదవీ శాశ్వతం కాదు పార్టీలు శాశ్వతం కాదు ప్రజా సేవే శాశ్వతం ● సొంత పార్టీ పెట్టి గెలిచినోడే గొప్పోడు ● పక్కోళ్ల పార్టీలో దూరి పదవులు ఆశించడం గొప్ప కాదు ● మాటలు మాట్లాడినంత సులవుగా ప్రజాసేవ చేయడం కష్టతరమే ● సీఎం పదవితో లక్కీ ఛాన్స్ కొట్టేసిన రేవంత్ రెడ్డి ● రాజకీయ పోత్తులతో భలే అవకాశం పొందుకున్నాడు ● డాక్టర్ బరిగెల శివ

హైదరాబాద్ జై భీమ్ డెస్క్:-

ప్రత్యక్ష రాజకీయాలకు పరోక్ష రాజకీయాలకు ఎంతో వ్యత్యాసం ఉంటుందని డాక్టర్ డాక్టర్ బరిగెల శివ అభిప్రాయం వ్యక్తం చేశారు.నేరుగా వచ్చిన రాజకీయ పదవుల్లో ఎంతో మనోధైర్యం ఉంటుందని పరోక్షంగా వచ్చిన రాజకీయ పదవుల్లో కావలసినంత మనోధైర్యం ఉండదని తెలిపారు. ఏ రాజకీయ నాయకుడైన పదవులు వచ్చేంతవరకు ప్రజలపై ఎక్కడలేని ప్రేమానురాగాలను కనపరుస్తారని రాజకీయ పదవులు రాగానే ఒక్కసారిగా మారిపోతున్నారని తీవ్రంగా విమర్శించారు.రాజకీయ పదవులు అధిరోహించే ముందు ఉన్నంత నీతి రాజకీయ పదవులు అధిరోహించాక కనబడటం లేదన్నారు.ఏ రాజకీయ పార్టీయైనా ఎన్నికల ముందు ఇతర పార్టీలతో జతకలుస్తూ పోటీలో నిలబడి ఘట్టెక్కుతున్నారణి గట్టి ప్రయత్నాలు చేసుకోవడం రాజకీయాల్లో ఆనవాయితీ అయినప్పటికీ కేవలం పదవుల కోసం కేవలం అధికారం కోసమో పొత్తులు పెట్టుకోవడాన్ని సహజంగా గమనించినట్లయితే అలాంటి పొత్తులతో లభించే రాజకీయ పదవులు నాయకులను మాత్రమే అభివృద్ధి పరుస్తాయని ప్రజల ప్రయోజనాల కొరకు పని చేసేవిగా ఉండబోవని సమాధానం ఇచ్చారు.ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి సీఎం కాకముందుకు ఆయా పార్టీలలో రాజకీయ నేతగా ఉన్నప్పుడు ఇతర పార్టీలపై ఘాటుగా విమర్శలు చేశారని ప్రజల్లో బలమైన నేతగా ఎదగడం కోసం అన్ని రకాల శక్తి యుక్తుల్ని ఉపయోగించుకున్నాడని తెలిపారు. అదే క్రమంలో పలు పార్టీలు మారుతూ తన రాజకీయ ప్రస్థానాన్ని బలపరచుకున్నాడని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ జాతీయస్థాయిలో అధికారంలో ఉన్నప్పుడు తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందని రాష్ట్రం ఏర్పడ్డాక టిడిపి పార్టీ తెలంగాణలో బలహీన పడిందని అప్పటి సీఎం చంద్రబాబుతో సన్నిహితంగా

- మిగతా 2లో..

## ఆరు గ్యారెంటీలకు రూ.50,713 కోట్లు..

### తెలంగాణ బడ్జెట్ పార్ట్ - 3


2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను రాష్ట్ర బడ్జెట్ ను తెలంగాణ డిప్యూటీ స్పీకర్, ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. రూ 3,24,234 కోట్లతో బడ్జెట్ ను ఆయన ప్రవేశపెట్టారు. రాష్ట్రంలోని ప్రతి పౌరుడికి సామాజిక, ఆర్థిక న్యాయం అందించడమే తమ లక్ష్యమని ఈ సందర్భంగా మల్లు భట్టి తెలిపారు. - హైదరాబాద్, జై భీమ్ న్యూస్



2

## ప్రభుత్వ ఇంటర్ కాలేజీల్లో చదివే విద్యార్థులకు గుడ్‌న్యూస్

బడ్జెట్‌లో కొత్త పథకం ప్రకటన



2

## విద్యావిధానంలో మార్పులు

- ఇక టెన్త్ పరీక్షలు ఉండవు - రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు

2

## పట్టాలపైనే నిలిచిపోయిన హైదరాబాద్ మెట్రో రైళ్లు..

తీవ్ర ఇబ్బందులు పడ్డ ప్రయాణికులు!



2




## హైదరాబాద్‌లోని ఉద్యోగులకు హెచ్ఆర్ఏపై కేంద్ర ప్రభుత్వం తీపికబురు

హైదరాబాద్, జై భీమ్ న్యూస్

తెలంగాణ రాజధాని హైదరాబాద్‌లో ఉద్యోగం చేసేవారికి కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఇంటి అద్దె భత్యం (హెచ్ఆర్ఏ) మినహాయింపును 50 శాతానికి పెంచింది. ఇప్పటి వరకు ముంబై, కోల్‌కతా, ఢిల్లీ, చెన్నై నగరాలను మాత్రమే మెట్రో నగరాలుగా పరిగణించేవారు. దీనితో ఆయా నగరాల్లో హెచ్ఆర్ఏ మినహాయింపు పరిమితి 50 శాతంగా ఉంటోంది. తాజాగా ఈ జాబితాలో హైదరాబాద్‌తో పాటు బెంగళూరు, పుణే, అహ్మదాబాద్ చేరాయి. ఆదాయపు పన్ను నిబంధనలు, 2026ను కేంద్రం నోటిఫై చేసింది. ఆరు దశాబ్దాల పాత ఆదాయపు పన్ను చట్టం-1961 స్థానంలో కొత్త ఆదాయపు పన్ను చట్టాన్ని ప్రభుత్వం అమల్లోకి తెస్తోంది. ఇందులో భాగంగా ఏప్రిల్ 1 నుంచి రాబోయే కొత్త నిబంధనలను నోటిఫై చేస్తూ గెజిట్ జారీ చేసింది. వచ్చే ఆర్థిక సంవత్సరంతో 8 నగరాల్లోని ఉద్యోగులకు తమ వేతనంలో 50 శాతం వరకు హెచ్ఆర్ఏ కింద పన్ను మినహాయింపును పొందవచ్చు. 2027 జులైలో ఫైల్ చేయబోయే రిటర్నుల సమయంలో ఇది వర్తిస్తుంది. హెచ్ఆర్ఏ మినహాయింపు పొందాలంటే ఇకపై పన్ను చెల్లింపుదారులు తాము నివసిస్తున్న ఇంటి యజమానితో తమకు ఉన్న సంబంధాన్ని తప్పనిసరిగా వెల్లడించవలసి ఉంటుంది. ఫారమ్ 124లో ఈ వివరాలు నమోదు చేయాలి. పార్లమెంటు ఆగస్ట్ 12న కొత్త ఆదాయపు పన్ను బిల్లుకు ఆమోదం తెలిపింది.

# ట్రాఫిక్ చలాన్లపై తెలంగాణ సర్కార్ కొరడా.. ఇకపై కఠిన చర్యలు



**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

తెలంగాణలో వాహనదారులకు ఇది ముఖ్యమైన హెచ్చరిక. ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించి, పెండింగ్ చలాన్లను చెల్లించకుండా నిర్లక్ష్యం వహిస్తే ఇకపై తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుంది. పదేపదే నిబంధనలు అతిక్రమించినా, జరిమానాలు కట్టకపోయినా వాహన రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ (ఆర్సీ), డ్రైవింగ్ లైసెన్స్ (డీఎల్) స్తంభింపజేసే (ఫ్రీజ్) కఠిన నిబంధనలను అమలు చేసేందుకు రవాణా శాఖ సిద్ధమవుతోంది. పెండింగ్ చలాన్ల వసూలు, వాటిపై వచ్చే వివాదాల పరిష్కారం కోసం ప్రభుత్వం విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టింది. కేంద్ర మోటార్ వాహన నిబంధనలకు అనుగుణంగా జరిమానాలపై వచ్చే అభ్యంతరాలను పారదర్శకంగా, వేగంగా పరిష్కరించేందుకు 'గ్రీవెన్స్ రెడ్రెసల్ అథారిటీ'ని ఏర్పాటు చేయనున్నారు. దీనికి సంబంధించిన ప్రాథమిక నోటిఫికేషన్ త్వరలో వెలువడనున్నట్లు సమాచారం. ఈ కొత్త విధానంలో వాహనదారులు తమ ఫిర్యాదులను కేవలం ఆన్‌లైన్ పోర్టల్ ద్వారానే నమోదు చేయాలి. సాంకేతిక లోపాలు, డేటా ఎంట్రీ పొరపాట్లు, వాహనం అమ్మిన తర్వాత వచ్చే తప్పుడు చలాన్ల వంటి సమస్యలను పోలీసు, రవాణా శాఖలకు చెందిన ఉన్నతాధికారులు నిర్దేశిత గడువులోగా పరిష్కరిస్తారు. హైదరాబాద్, సైబరాబాద్ వంటి కమిషనరేట్లలో ట్రాఫిక్ డీసీపీలు, ఇతర జిల్లాల్లో ఎస్పీలు, రవాణా శాఖలో ఆర్టీవోలు గ్రీవెన్స్ అధికారులుగా వ్యవహరిస్తారు. చలాన్ల జారీ నుంచి పరిష్కారం వరకు ప్రభుత్వం స్పష్టమైన కాలపరిమితులను నిర్దేశించింది. కెమెరా ఆధారిత చలాన్‌ను 3 రోజుల్లో, మాన్యువల్ చలాన్‌ను 15 రోజుల్లోగా పంపాలి. చలాన్ అందిన 45 రోజుల్లో వాహనదారుడు జరిమానా కట్టాలి లేదా ఆన్‌లైన్‌లో అభ్యంతరం తెలపాలి. ఫిర్యాదు అందిన 30 రోజుల్లోగా అధికారులు తమ నిర్ణయం వెల్లడించాలి. అధికారుల నిర్ణయంపై అసంతృప్తిగా ఉంటే, చలాన్ మొత్తంలో 50 శాతం చెల్లించి కోర్టును ఆశ్రయించే అవకాశం కల్పించారు. ఈ విధానంలో అత్యంత కీలకమైన అంశం ఏమిటంటే, ఒక వాహనంపై ఏడాదిలో 5 కంటే ఎక్కువ చలాన్లు పెండింగ్‌లో ఉంటే, ఆ సమాచారం నేరుగా రవాణా శాఖకు వెళ్తుంది. వెంటనే సంబంధిత వ్యక్తి డ్రైవింగ్ లైసెన్స్ లేదా వాహన ఆర్సీని అధికారులు బ్లాక్ చేస్తారు. ఇలా బ్లాక్ అయిన తర్వాత ఆ వాహనానికి సంబంధించిన ఫిట్‌నెస్, యాజమాన్య బదిలీ వంటి ఏ ఆర్టీఏ సేవలు పొందడం సాధ్యం కాదు. పెండింగ్‌లో ఉన్న చలాన్లన్నీ పూర్తిగా చెల్లించిన తర్వాతే ఈ సేవలను తిరిగి పునరుద్ధరిస్తారు. ఈ కఠిన నిబంధనల ద్వారా వాహనదారుల్లో బాధ్యతను పెంచడంతో పాటు, రాష్ట్రంలో రహదారి భద్రతను మెరుగుపరచాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

## ఆరు గ్యారెంటీలకు రూ.50,713 కోట్లు.. తెలంగాణ బడ్జెట్ పార్ట్ - 3

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

2026–27 ఆర్థిక సంవత్సరానికి గాను రాష్ట్ర బడ్జెట్ ను తెలంగాణ డిప్యూటీ స్పీకర్, ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. రూ 3,24,234 కోట్లతో బడ్జెట్ ను ఆయన ప్రవేశపెట్టారు. రాష్ట్రంలోని ప్రతి పౌరుడికి సామాజిక, ఆర్థిక న్యాయం అందించడమే తమ లక్ష్యమని ఈ సందర్భంగా మల్లు భట్టి తెలిపారు.

**బడ్జెట్ వివరాలు:** ఆరు గ్యారెంటీలకు రూ. 50,713 కోట్లు. సంక్షేమం, అభివృద్ధికి రూ. 1,45,592 కోట్లు. ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా ద్వారా ప్రతి కుటుంబానికి రూ. 5 లక్షల కవరేజ్. జూన్ 2 నుంచి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలు. 2026–27 ఏడాది పాలిటెక్నిక్ కాలేజీల్లో కొత్తగా 15 కోర్సులు. చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీకి రూ. 400 కోట్లు. దివ్యాంగ విద్యార్థులకు రెట్రో ఫిట్టెడ్ మోటరైజ్డ్ వాహనాల పంపిణీ. వెల్ఫేర్ స్కూల్స్‌లో వసతుల కల్పనకు రూ. 100 కోట్లు. 57 పాలిటెక్నిక్ కాలేజీలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్స్‌గా అప్‌గ్రేడేషన్. విద్యాశాఖ పరిధిలోకి స్కిల్ యూనివర్సిటీ. విదేశాల్లో యువతకు ఉపాధి అవకాశాల కోసం కొత్తగా సీఎం ఓవర్సీస్ ఎంప్లాయ్‌మెంట్ కార్యక్రమం. భూ భారతి చట్టం – 2025 అమలు. ఏఐ ఆధారిత 'భూ మిత్ర' చాట్‌బాట్ ప్రవేశపెట్టడం. డ్వాక్రా మహిళలకు రూ. 2,500 కోట్ల వడ్డీ లేని రుణాలు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్ పెట్టే వారి రుణ వడ్డీ కోసం రూ.350 కోట్లు. ఆలయాల అభివృద్ధికి రూ. 440 కోట్లు. హెచ్‌ఎండీఏ అభివృద్ధికి రూ. 500 కోట్లు. మిషన్ భగీరథ అర్బన్ కు రూ. 500 కోట్లు. క్యూర్ ఏరియా అభివృద్ధికి రూ. 2,654 కోట్లు. పెట్రోల్, డీజిల్ ఆటోలు ప్రభుత్వ ఖర్చుతో ఈవీలుగా మార్పు. కొత్తగా 17 మెడికల్ కాలేజీల నిర్మాణం. షెడ్యూల్ తెగలకు 100 శాతం సబ్సిడీతో సోలార్ పంపుసెట్లు.

## మల్లు భట్టి విక్రమార్క ప్రసంగం కొనసాగుతుండగానే... బీఆర్ఎస్ వాకౌట్

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు వాడీవేడిగా కొనసాగాయి. ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క ఈరోజు అసెంబ్లీలో తన బడ్జెట్ ప్రసంగాన్ని ప్రారంభించగానే.. ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ ఊహించని రీతిలో నిరసన వ్యక్తం చేసింది. ప్రభుత్వం ప్రజల 'చెవిలో పూలు' పెట్టి మోసం చేస్తోందని అంటూ, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలంతా తమ చెవుల్లో రంగు రంగుల పువ్వులు పెట్టుకుని సభలోకి వచ్చారు. బడ్జెట్ ప్రసంగం మొదలవ్వగానే బీఆర్ఎస్ సభ్యులు స్పీకర్ పోడియం వద్దకు దూసుకెళ్లారు. ఆరు గ్యారంటీలు ఏమయ్యాయి? నిరుద్యోగ భృతి ఎక్కడ? రెండు లక్షల ఉద్యోగాల హామీ ఏమైంది? అంటూ నినాదాలతో సభను హోరెత్తించారు. భట్టి విక్రమార్క ప్రసంగాన్ని అడ్డుకునే ప్రయత్నం చేసిన బీఆర్ఎస్ నేతలు, అనంతరం నిరసనగా సభ నుండి వాకౌట్ చేశారు. సభ నుంచి బయటకు వచ్చిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు శాసనసభ ఎంట్రీ గేట్ వద్ద బైఠాయించి ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా వారు ప్రభుత్వంపై విమర్శలు సంధించారు. "పెళ్లి చేసుకునే ఆడబిడ్డలకు తులం బంగారం ఇస్తామని చెప్పి ఇప్పుడు మొహం చాటేస్తున్నారు. ఇది పేద మహిళలను వంచించడమే" అని ధ్వజమెత్తారు. రెండు లక్షల ఉద్యోగాల భర్తీ విషయంలో ప్రభుత్వం మాట తప్పిందని, యువతను నట్టేట ముంచిందని ఆరోపించారు. ఈ బడ్జెట్‌లో రైతులు, మహిళలు, నిరుద్యోగులకు కేటాయింపులు నామమాత్రంగానే ఉన్నాయని, ఇది కేవలం అంకెల గారడీ మాత్రమేనని బీఆర్ఎస్ నేతలు విమర్శించారు.

# పొత్తులు భలే చిత్తులు

మొదటి పేజీ తరువాయి

ఉండుకుంటూనే కాంగ్రెస్ పార్టీలో చేరితన రాజకీయ ప్రస్తానాన్ని తన రాజకీయ అధికారాన్ని బలపరుచుకు న్నాడని తెలిపారు.సొంత పార్టీలో కాకుండా ఇతర పార్టీలో చేరి ప్రధాన నాయకులకు లభించలేనంత ఆదరణ గౌరవాన్ని సంపాదించుకొని ఏకంగా 40 సంవ త్సరాల రాజకీయ చరిత్ర కలిగిన భట్టి విక్రమార్క దుద్దిల్ల శ్రీధర్ బాబు షబ్బీర్ ఆలీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి దామో దర రాజనర్సింహ లాంటి సీనియర్ కాంగ్రెస్ నేతలను ఒక్కసారిగా వెనక్కి నెట్టి జాతీయ కాంగ్రెస్ పార్టీతో సయోధ్య ఏర్పరచుకొని తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఏర్పడగానే ఒక్కసారిగా సీఎం పదవిని దక్కించు కున్నాడని గుర్తు చేశారు.నిజాయితీగా ప్రస్తావించాల్సి వస్తే తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ పాలించిన పది సంవత్సరాలలో తెలంగాణ ప్రాంతానికి ఏమాత్రం అభివృద్ధి జరగలేదని విశ్వమంతా తెలిసే విధంగా ప్రచారం చేసిన ఇతర పార్టీలు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం మాత్రమే పుట్టినటువంటి పార్టీగా బీఆర్ఎస్ పార్టీని ఓడించడానికి 30 లక్షల నిరుద్యోగులు బలంగా పాటుపడ్డారని సీఎం రేవంత్ రెడ్డి అనేక సందర్భాల్లో తెలిపినప్పటికీ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఏర్పడి సీఎం రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన నాటి నుండి నేటి వరకు నిరుద్యోగులు ఎంతో అల్లాడుతున్నారన్నది జగమెరిగిన సత్యం అన్నారు.తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ పరిపాలనను గమనించినట్లయితే ప్రజాసేవ కన్న పగలు ప్రతికారాలతో కూడిన విధానాలే ఎక్కువగా సాగుతున్నాయని సాక్షాత్తు సీఎం రేవంత్ రెడ్డి స్థాయి లాంటి వ్యక్తి అసెంబ్లీలో గాని బయట గాని రాజకీయ పరిపక్వత కలిగిన భాష మాట్లాడాల్సిన ప్రతి సందర్భం లో ఇష్టమొచ్చిన బూతులు తిడుతూ ప్రజలను రెచ్చగొ డుతున్నారని తీవ్రంగా విమర్శించారు.క్యాబినెట్ లోని ప్రధాన పదవులన్నీ తన చేతుల్లోనే పెట్టుకొని అడ్డొస్తున్న కాంగ్రెస్ సీనియర్ నాయకులను తొక్కేస్తూ రాష్ట్ర క్యాబినెట్లో పరిపాలన శాఖ, హోం శాఖ, విద్యాశాఖ, మున్సిపల్ శాఖ, లాంటి ప్రధాన శాఖలను తన చేతుల్లో పెట్టుకొని ఏ శాఖకు తగిన న్యాయం చేయకుండా ప్రతిపక్షాలపై పచ్చి బూతులతో పబ్బం గడుపుతున్నారని తే వరంగాగా విమర్శించారు. ప్రతి విషయంలో ప్రజలపైనే కాకుండా ఇతర పార్టీలపై లెక్క లేనంత అక్కాసు వెళ్లగక్కుతూ ప్రజాసేవను అభాసుపాలు చేస్తున్నారని దానివల్ల తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఉనికి పూర్తిగా దెబ్బతింటుందని కాంగ్రెస్ సీనియర్ నేతలతో పాటు రాజకీయ విశ్లేషకులు చాలా సందర్భాల్లో వాళ్ల వాళ్ల భావాలను తెలియజేస్తున్నార న్నారు మున్సిపల్ శాఖ తన చేతిలో పెట్టుకొని రాష్ట్రవ్యాప్తంగా పేద లైన్లను కూల్చేస్తున్నాడని భయంక రమైన నిందను మోస్తున్నాడ న్నారు మునుపెన్నడూ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ఆర్ఎస్ఎస్ భావజాలం విపరీతంగా పెరిగిపోతుందని తెలంగాణను పాలిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో సాధారణ ప్రజలపై క్రిస్టియన్ మైనారిటీలపై ఆర్ఎస్ఎస్ దాడులు లెక్కలేకుండా పెరిగిపోతున్నాయని అదంతా హోం శాఖ మంత్రిగా పనిచేస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి ఎందుకు అర్థం కావడం లేదు అంటూ సూటిగా నిలదీశారు.ప్రజలకు కావలసిన మేలు చేయకుండా సొంత పార్టీ నేతలను సైతం అణిచివేస్తూ ఇబ్బందుల పాలు చేస్తూ ఇతర పార్టీలు సొంత నేతలనుఇతర పార్టీ నేతలు దాడులు చేస్తున్నప్పటికీ పెద్దగా పట్టించు కోకుండా అవకాశవాద రాజకీయాలను పెంచి పోషిస్తున్నాడని పెద్ద ఎత్తున విమర్శలు ఎదుర్కోవాల్సిన పరిస్థితులు ఎదురవుతున్నా యన్నారు.మొత్తం మీదుగా తెలంగాణ రాష్ట్రంలో బీహార్ రాష్ట్ర పాలన పరిస్థితులు తలెత్తుతున్నాయని ఇప్పటికే ఆంధ్ర పెత్తనం అంత తెలంగాణలో చేరిపోయి ప్రజలను తీవ్రమైన ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలంగాణ ప్రజా పాలన ప్రజలకు సేవ చేయడం ఏమో గాని ప్రజల ఉసురు పోసుకుంటుందని ప్రజలు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తున్నారని తెలిపారు. ఇప్పటివరకు కాంగ్రెస్ పార్టీ వల్ల గాని సీఎం రేవంత్ రెడ్డి వాళ్ళ గాని తెలంగాణ ప్రజలకు పెద్దగా లబ్ధి చేకూర్చబడింది ఏమీ లేదని పైగా ప్రభుత్వ వ్యవస్థలని ఒక్కొక్కటిగా నిర్వీర్యమైపోయే స్థాయికి పరిస్థితికి చేరువయ్యాయని ప్రభుత్వ కార్యాలయాల పరిస్థితులు



తెలియజేస్తున్నాయన్నారు. రాజకీయ పదవులతో కాలాన్ని గాని అధికారాన్ని గాని ఆధిపత్యం చేస్తూ అనుభవించవచ్చునేమో గాని ప్రజలకు సేవ చేయనిక ప్రభుత్వాలు పడిపోవడం ఖాయం అంటూ తెలియజేశారు.మొత్తం మీదుగా తెలంగాణ రాష్ట్రాన్ని బిహారి రాష్ట్రం మాదిరిగా ఆంధ్ర నాయకులకు సహకారంగా తయారు చేసే పరిస్థితుల్లో భ అభివృద్ధి అనే మాటను పక్కనపెట్టి పేద ప్రజల జీవన విధానంపై తీవ్రమైన దెబ్బ కొడుతున్నారని తెలంగాణ ప్రజలంతా గుర్తించాలన్నారు.

**రేవంత్ రెడ్డి రాజకీయ ప్రస్థానం..**

రేవంత్ రెడ్డి ఎప్పుడూ స్వశక్తితో గెలవలేదు .మేడ్చల్ జడ్పీటీసీ అన్ని పార్టీల జెండాలు కట్టుకుని జైపాల్ రెడ్డి తెరవెనక రాజకీయం చేస్తే గెలిచాడు .స్థానిక సంస్థల ఎమ్మెల్సీ గా కూడా కాంగ్రెస్ అభ్యర్థికి వ్యతిరేకంగా మిగతా అన్ని పార్టీలను ప్రాధేయపడి గెలిచాడు. 2009లో టీడీపీ ఎమ్మెల్యేగా గెలిచినప్పుడు టీఆర్ఎస్ తో పొత్తు ఉంది. 2014 లో బీజేపీ తో పొత్తుతో టీడీపీ ఎమ్మెల్యేగా గెలిచాడు. 2018 లో కాంగ్రెస్ తో పొత్తు ఉన్నా ఎమ్మెల్యేగా ఓడిపోయాడు. 2023లో ఎమ్మెల్యేగా గెలిచినప్పుడు వామపక్షాలతో పొత్తు ఉంది. ఇక ముఖ్యమంత్రి పదవిని సొంత పార్టీ పెట్టుకుని సాధించలేదు. ఈ నిజంగా రేవంత్ రెడ్డి అనుభవించిన ప్రతి పదవిలో ఇతర పార్టీలతో పొత్తు ఉందన్న సంగతి మర్చిపోవద్దని రాజకీయ ఎత్తుపల్లాలను ఏ పార్టీయైనా అనుభవించక తప్పదని గుర్తు చేస్తూ మొత్తం మీదుగా తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి పరిపాలన వల్ల పేద ప్రజలు హరిగోశపడుతున్నారు అన్నది ముమ్మాటికి వాస్తవం అన్నారు.

# పట్టాలపైనే నిలిచిపోయిన హైదరాబాద్ మెట్రో రైళ్లు..

**తీవ్ర ఇబ్బందులు పడ్డ ప్రయాణికులు!**


**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

నిత్యం వేలాది మందిని గమ్యస్థానాలకు చేర్చే హైదరాబాద్ మెట్రో రైలు సేవల్లో నేడు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ముఖ్యంగా నగరంలో అత్యంత రద్దీగా ఉండే నాగోల్ – రాయదుర్గం మార్గంలో సాంకేతిక లోపం తలెత్తడంతో రైళ్లు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. దీంతో ఆఫీసులకు, కళాశాలలకు వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ ఉదయం రద్దీ సమయంలో నాగోల్ నుండి రాయదుర్గం వెళ్లే మార్గంలో ఒక్కసారిగా మెట్రో రైళ్లు నిలిచిపోయాయి. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. సిగ్నలింగ్ వ్యవస్థలో లేదా విద్యుత్ సరఫరాలో తలెత్తిన సాంకేతిక సమస్యే దీనికి ప్రధాన కారణం. రైళ్లు స్టేషన్ల మధ్యలో, పట్టాలపైనే నిలిచిపోవడంతో లోపల ఉన్న ప్రయాణికులు ఉక్కపోతతో, ఆందోళనతో గడిపారు. రైళ్లు కదలకపోవడంతో ప్రయాణికులు మెట్రో కోచ్‌లలోనే సుమారు 30 నిమిషాల పాటు చిక్కుకుపోయారు. సోషల్ మీడియా వేదికగా పలువురు ప్రయాణికులు తమ గోడును వెళ్లబోసుకున్నారు. రైల్వే స్టేషన్లలో కూడా రద్దీ విపరీతంగా పెరిగిపోయి, ప్రయాణికుల మధ్య తోపులాట వంటి దృశ్యాలు కనిపించాయి. ముఖ్యంగా అమీర్‌పేట్, ప్రకాష్ నగర్, హైటెక్ సిటీ స్టేషన్లలో రద్దీని నియంత్రించడం సిబ్బందికి కష్టతరంగా మారింది. మెట్రో సాంకేతిక బృందం యుద్ధ ప్రాతిపదికన రంగంలోకి దిగి మరమ్మతులు చేపట్టింది. సుమారు 30 నిమిషాల కృషి తర్వాత సాంకేతిక లోపాన్ని సరిదిద్దారు. అనంతరం మెట్రో రైలు సేవలు తిరిగి ప్రారంభమయ్యాయని, ప్రస్తుతం సర్వీసులు యథావిధిగా నడుస్తున్నాయని హైదరాబాద్ మెట్రో రైలు సంస్థ అధికారికంగా ప్రకటించింది. ప్రయాణికులకు కలిగిన అంతరాయానికి సంస్థ విచారం వ్యక్తం చేసింది.

# ప్రభుత్వ ఇంటర్ కాలేజీల్లో చదివే విద్యార్థులకు గుడ్‌న్యూస్

**బడ్జెట్‌లో కొత్త పథకం ప్రకటన**

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**



తెలంగాణలోని ఇంటర్, ఐటీఐ విద్యార్థులకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీపి కబురు అందించింది. ఇప్పటివరకు ప్రభుత్వ పాఠశాలలకే పరిమితమైన మధ్యాహ్న భోజన పథకాన్ని ఇకపై ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లోనూ అమలు చేయనున్నట్లు ప్రకటించింది. దీంతో పాటు, ఐటీఐ, ఏటీసీలలో చదివే విద్యార్థులకు నెలకు రూ.2,000 చొప్పున ఉపకార వేతనం అందించనున్నట్లు వెల్లడించింది. 2026–27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వార్షిక బడ్జెట్‌ను ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క శుక్రవారం అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు భరోసా కల్పించే ఈ రెండు కీలక పథకాలను ప్రకటించారు. పాఠశాల విద్యార్థుల్లాగే ఇంటర్ విద్యార్థులకు కూడా పౌష్టికాహారం అందించే లక్ష్యంతో మధ్యాహ్న భోజన పథకాన్ని విస్తరిస్తున్నట్లు తెలిపారు. వృత్తి విద్యా కోర్సులు చదివే ఐటీఐ, ఏటీసీ విద్యార్థులను ఆర్థికంగా ఆదుకునేందుకు ఉపకార వేతనం అందిస్తున్నట్లు వివరించారు. మొత్తం రూ.3,24,234 లక్షల కోట్లతో ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్‌లో ప్రభుత్వం విద్యాశాఖకు పెద్దపీట వేసింది. ఈ విద్యా సంవత్సరానికి గాను విద్యాశాఖకు రూ.26,674 కోట్లను కేటాయించింది. ఇందులో భాగంగానే విద్యార్థుల సంక్షేమం కోసం ఈ కొత్త పథకాలను ప్రకటించినట్లు తెలుస్తోంది. ప్రభుత్వ నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది ఇంటర్, ఐటీఐ విద్యార్థులకు ప్రయోజనం చేకూరనుంది.

# విద్యావిధానంలో మార్పులు

**- ఇక టెన్త్ పరీక్షలు ఉండవు - రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు**

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**



ఫోన్ ట్యాపింగ్ అరెస్టులు, సీనియర్ నాయకుడు జీవన్ రెడ్డి వ్యవహారం, విద్యా విధానం అంశాలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. మీడియాతో పిచ్చాపాటిగా మాట్లాడిన ఆయన, విద్యా విధానంలో కీలక మార్పులు తెస్తున్నామని స్పష్టం చేశారు. ఇక టెన్త్ పరీక్షలు ఉండవని చెప్పారు. నర్సరీ నుంచి 12వ తరగతి వరకు ఒకే విధానం ఉంటుందని, దీనిని మున్ముందు అమలుచేస్తామని అన్నారు. మూసీ ప్రక్షాళన ఆగదని, ముందుకు సాగుతుందని స్పష్టం చేశారు. జగిత్యాలకు చెందిన తమ పార్టీ సీనియర్ నాయకుడు జీవన్ రెడ్డి వ్యవహారాన్ని టీపీసీసీ అధ్యక్షుడు, పార్టీ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ చూసుకుంటారని తెలిపారు. అటు, ఫోన్ ట్యాపింగ్ కేసులో అరెస్టులు కొనసాగుతాయని తెలిపారు. చట్టప్రకారమే ఈ దర్యాప్తు కొనసాగుతోందని అన్నారు. విద్యావిధానంలో మార్పులు చేస్తున్నామని, ఇక పదో తరగతి బోర్డు పరీక్షలు ఉండబోవని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో అరెస్టులు ఏవని విపక్షాలు ప్రశ్నిస్తుండటంపై కూడా ముఖ్యమంత్రి స్పందించారు. విచారణ జరపకుండానే అరెస్టులు చేయలేం కదా అన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో కోర్టు క్లీన్ చిట్ ఇచ్చిందని హరీశ్ రావు అసత్య ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హరీశ్ రావుకు సిద్దిపేటకు చెందిన చక్రధర్ కేసులోనే క్లీన్ చిట్ వచ్చిందని తెలిపారు. పదేళ్లు బీఆర్ఎస్ చేసిన అప్పులకు వడ్డీలు చెల్లిస్తున్నామని ముఖ్యమంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. వాళ్లు చేసిన తప్పులకు చెవిలో పువ్వులు కాదని, వీపుపై బండలు పెట్టాలని అన్నారు. ఫార్ములా ఈ–రేసు కేసులో విచారణకు ఇటీవల కేంద్రం అనుమతి ఇచ్చిందని, ఇప్పటికే అరవింద్ కుమార్‌ను సస్పెండ్ చేశామని అన్నారు.

# ఏపీకి వర్ష సూచన..

**దక్షిణ కోస్తాలో వడగళ్ల వాన హెచ్చరిక!**

**విజయవాడ, జై భీమ్ న్యూస్**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రానున్న మూడు రోజుల పాటు విస్తారంగా వర్షాలు కురుస్తాయని అమరావతి వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఏపీ తీరం, దాని పరిసర ప్రాంతాల్లో సముద్ర మట్టానికి 3.1 కిలోమీటర్ల ఎత్తులో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని, దీని ప్రభావంతో వాతావరణంలో మార్పులు చోటుచేసుకున్నాయని తెలిపింది. ముఖ్యంగా శుక్రవారం (మార్చి 20) దక్షిణ కోస్తా, రాయలసీమ ప్రాంతాల్లోని పలుచోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. దక్షిణ కోస్తాలో అక్కడక్కడా వడగళ్ల వాన పడే సూచనలు ఉన్నాయని పేర్కొంది. ఈ ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీస్తాయని, కొన్ని సమయాల్లో గాలి వేగం గంటకు 60 కిలోమీటర్లకు చేరవచ్చని అప్రమత్తం చేసింది. ఇక ఉత్తర కోస్తాంధ్ర, యానాంలోనూ శుక్రవారం చాలాచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు పడతాయని తెలిపింది. ఈ ప్రాంతంలో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని వివరించింది. ఉపరితల ఆవర్తనంతో పాటు గల్ఫ్ ఆఫ్ మన్నార్ నుంచి తమిళనాడు మీదుగా కర్ణాటక వరకు సముద్ర మట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో మరో ద్రోణి విస్తరించి ఉండటం కూడా ఈ వర్షాలకు కారణంగా అధికారులు పేర్కొన్నారు. రాబోయే రెండు, మూడు రోజుల పాటు రాష్ట్రంలో ఇదే తరహా వాతావరణం కొనసాగుతుందని, ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఉష్ణోగ్రతల్లో మొదటి మూడు రోజులు పెద్దగా మార్పులు ఉండవని, ఆ తర్వాత స్వల్పంగా పెరిగే అవకాశం ఉందని తెలిపారు.

# ముస్లిం సోదరులకు ఈద్ ముబారక్ తోపా కిట్లను పంపిణీ చేసిన రాష్ట్ర పంచాయతీ శాఖ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య, మండల అధ్యక్షులు జయరాం రెడ్డి






**మంగపేట మార్చి 20: జై భీమ్ న్యూస్**

ములుగు జిల్లా మంగపేట మండలం కమలాపురం గ్రామంలో మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు టీవీ హీదాయతుల్లా ఆధ్వర్యంలో కమలాపురం ముస్లిం సోదరి సోదరిమనులకు తెలంగాణ ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం ఈ రోజు రంజాన్ పండుగ సందర్భంగా ముఖ్యతిధులుగా రాష్ట్ర పంచాయతీ శాఖ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య, మండల అధ్యక్షులు మైల జయరాం రెడ్డి మంత్రి సీతక్క పంపిన ఈద్ ముబారక్ తోపా కిట్లను ముస్లిం సోదర్లకు పంపిణి చేయడం జరిగింది. వారు మాట్లాడుతు ఆ అల్లా దీవెనలు అందరిపై ఉండాలి ముస్లింలు రంజాన్ పండుగను జరుపుకొనుటకు రంజాన్ నెల నేపథ్యంలో ముస్లింలు గత నెల రోజులుగా ఉపవాస దీక్షలు చేస్తూ నేటితో ముగించుకొని బంధుమిత్రులతో ఆత్మీయమిత్రులతో రంజాన్ పండుగను ఘనంగా జరుపుకుంటారు. అదే విదంగా మంగపేట కమలాపురం జమ మసీద్ లకు చుట్టూ ప్రహరీ గోడ కావాలి అని అడుగగా వెంట్టనే గుమ్మడి సోమయ్య మంత్రి సీతక్క తో మాట్లాడి చుట్టూ ప్రహరీ గోడ కావాలని అడుగగా వెంట్టానే సీతక్క స్వందించి ప్రహరీ గోడ త్వరలోనే శాంక్షన్ చేపిస్తాను అని హామీ ఇవ్వడం జరిగింది. మైనార్టీ సెల్ మంగపేట మండల అధ్యక్షులు టీవీ హీదాయాతుల్లా తోటి ముస్లిం సోదరులు రాష్ట్ర పంచాయతీ శాఖ డైరెక్టర్ గుమ్మడి సోమయ్యకు మండల అధ్యక్షులు మైల జయరాం రెడ్డికి చాలువతో సన్మానిచ్చారు ఇట్టి కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి అయోరి యాణయ్య, జిల్లా కార్యదర్శి తుది భగవాన్ రెడ్డి, జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షులు మహబూబ్ ఖాన్, బీసీ సెల్ మండల అధ్యక్షులు ముత్తినేని ఆదినారాయణ,మాజీ సింగిల్విండో డైరెక్టర్ గంగినేని శేషగిరి వెంకన్న, మంగపేట గ్రామ అధ్యక్షులు మహమ్మద్ సయ్యద్ హుసేన్ ముస్లిం పెద్దలు తదితరులు పాలుగోన్నారు.

# కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**ఉద్యోగం ఊస లేదు జాబ్ క్యాలెండర్ జాడలేదు**
**ప్రభుత్వం మొద్దు నిద్ర వహిస్తుంది : కోరపల్లి రాజేష్**




**(కేయూ జై భీమ్ న్యూస్)**

ఉద్యోగ నోటిఫికేషన్ మరియు జాబ్ క్యాలెండర్ వెంటనే విడుదల చేయాలి. కాంగ్రెస్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిన కాకతీయ యూనివర్సిటీ రజక విద్యార్థి సంఘం ఇన్చార్జి కోరపల్లి రాజేష్ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినంక 100 రోజుల్లో హామీలను నెరవేరుస్తామని గద్దెనెక్కి కూర్చున్న ప్రభుత్వం ఇప్పటివరకు రెండు సంవత్సరాలు దాటిన ఉద్యోగ ఊసు లేదు జాబు క్యాలెండర్ జాడలేదు అని రాజేష్ అన్నారు. నిరుద్యోగ యువతను పట్టించుకోకుండా కాలయాపన చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలి అని కాకతీయ యూనివర్సిటీ రజక విద్యార్థి సంఘం ఇన్చార్జి కోరపల్లి రాజేష్ హెచ్చరించారు. రాష్ట్రంలో అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమైన ప్రజల సమస్యలు రాష్ట్ర అభివృద్ధి వంటి కీలక అంశాలపై చర్చ జరగాలని ప్రతి ఒక్కరు ఆశిస్తున్నారు నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న సమస్యలు ఉద్యోగ నియామకాలపై స్పష్టమైన చర్చ జరగకపోవడం బాధాకరమని కోరపల్లి రాజేష్ అన్నారు తెలంగాణలో వేలాది మంది నిరుద్యోగలు ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నారు అవసరమైన ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేయడంలో ప్రభుత్వం ఆలస్యం చేస్తుంది యువతను నిరాశ పెంచుతుంది ఎంతో కష్టపడి చదువుకుంటూ ఉద్యోగం కోసం ఎదురు చూస్తున్నారు రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ నోటిఫికేషన్లు వెంటనే విడుదల చేయాలని లేకుంటే అతి త్వరలో పెద్ద ఎత్తున నిరుద్యోగ యువత అంతా ఏకమై అసెంబ్లీ ముట్టడించే అవకాశాలు ఉన్నాయని విద్యార్థి సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ రజక విద్యార్థి సంఘం ఇన్చార్జి కోరపల్లి రాజేష్ తో పాటు రజక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ లో విద్యారంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి మొండి చెయ్యి

**(హనుమకొండ జై భీమ్ న్యూస్)**



3,24,234 కోట్ల రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి కేటాయించింది కేవలం 26,674 కోట్లే...!2026-27 ఆర్థిక సంఘం కేటాయింపులలో విద్యారంగానికి బడ్జెట్ లో కేటాయించిన నిధులు 8.22% మాత్రమే.2025-26 ఆర్థిక సంఘంలో 7.6% కేటాయించిగా ఈ సారి ఆ కేటాయింపులు 8.22% మాత్రమే ఈ రెండు బడ్జెట్లలో వ్యత్యాసం కేవలం 0.6% మాత్రమే. కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో విద్యారంగానికి 15% నిధులు కేటాయిస్తామన్నా ప్రతిపాదనకు మళ్లీ వెన్నుపోటు పొడిచింది. ఈ బడ్జెట్ ను అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య (ఏ ఐ ఫ్ డి ఎస్) రాష్ట్ర కమిటీగా మేము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం.ఉద్యమాబివందనాలు గడ్డం నాగార్జున. ఏ ఐ ఎఫ్ డి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి.

# మంత్రి కొండా సురేఖను కలిసిన వరంగల్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు మోహన్ గౌడ్




**హైదరాబాద్ : (జై భీమ్ న్యూస్)**

తెలుగు ప్రజల నూతన సంవత్సరమైన ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని, శుక్రవారం హైదరాబాదులోని బంజారాహిల్స్ కొండా నివాసంలో వరంగల్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు నకరకంటి మోహన్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు పుష్పగుచ్ఛం అందజేసి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. ఉగాది పండుగ కొత్త ఆశలు, కొత్త ఆరంభాలకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సిరిసంపదలు కలగాలని ఆకాంక్షించారు. అలాగే వరంగల్ అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలపై సేవాదళ్ నేతలతో చర్చించారు. ఈ కార్యక్రమంలో బరిగెల శివ,తదితరులు పాల్గొన్నారు.

# అరకొర నిధులతో విద్యారంగానికి అన్యాయం - డీటీఎఫ్ నిరసన



**హన్మకొండ, మార్చి 20, 2026 (జై భీమ్ న్యూస్)**

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యారంగానికి కేవలం 8.2 శాతం నిధులు కేటాయించడం తీవ్ర అన్యాయమని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ (డీటీఎఫ్) జిల్లా శాఖలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. విద్యారంగ అభివృద్ధికి ఈ నిధులు సరిపోవని స్పష్టం చేశాయి. డీటీఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు కే. యాకయ్య, ప్రధాన కార్యదర్శి ఏ. గోవిందరావు, హన్మకొండ జిల్లా అధ్యక్షుడు జి. ఉప్పలయ్య, ప్రధాన కార్యదర్శి కే. శ్రీనివాసులు మాట్లాడుతూ---మొత్తం రూ.3,24,234 కోట్ల బడ్జెట్లో కేవలం రూ.26,674 కోట్లు మాత్రమే విద్యారంగానికి కేటాయించడం సరికాదన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో విద్యకు 15 శాతం నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆ వాగ్దానాన్ని అమలు చేయకపోవడం దురదృష్టకరమని విమర్శించారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ పేరుతో కొద్ది పాఠశాలలపైనే దృష్టి పెట్టి, ప్రధాన స్రవంతి ప్రభుత్వ పాఠశాలలను నిర్లక్ష్యం చేయడం తగదని అన్నారు. విద్యారంగానికి కనీసం 20 శాతం నిధులు కేటాయించి ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలని డీటీఎఫ్ డిమాండ్ చేసింది. అదేవిధంగా, 01-07-2023 నుంచి అమలు కావాల్సిన పీఆర్సీ గడువు ముగిసి 32 నెలలు అవుతున్నప్పటికీ ఇప్పటివరకు రిపోర్టు తీసుకురాకపోవడం, బడ్జెట్లో ఈ అంశాన్ని ప్రస్తావించకపోవడం అన్యాయమన్నారు. 2024 మార్చి నుంచి పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయులు, ఉద్యోగుల పెన్షన్ బకాయిల చెల్లింపులపై కూడా ఎలాంటి ప్రస్తావన లేకపోవడాన్ని తప్పుబట్టారు. విద్యాశాఖను స్వయంగా నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి విద్యారంగంపై ఈ విధంగా నిర్లక్ష్యం చూపడం ఆశ్చర్యకరమని డీటీఎఫ్ నాయకులు వ్యాఖ్యానించారు. ఇప్పటికైనా ప్రభుత్వం విద్యారంగ కేటాయింపులను పునఃసమీక్షించి పెంచాలని హన్మకొండ, వరంగల్ జిల్లాల డీటీఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు.

# పలు కార్యక్రమలకు హాజరైన జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ బాబు



**గోవిందరావుపేట మార్చి 20: జై భీమ్ న్యూస్**




ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం పసర గ్రామానికి చెందిన అజీజ్ పాషా అన్నగారైన సాదిక్ పాషా ఇటీవల కాలంలో అనారోగ్యంతో మరణించగా ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు వారి కుటుంబాన్ని పరామర్శించి నేనున్నానని ధైర్యాన్ని కల్పించి వారి కుటుంబానికి అండగా బి ఆర్ ఎస్ పార్టీ ఉంటుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. అదే గ్రామనికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు రాజేంద్రచారి అమ్మ ఇటీవల కాలంలో మరణించగా రాజేంద్ర చారిని పరామర్శించి వారి అమ్మ ఆత్మ శాంతించాలని కోరుకున్న ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు. ఈ కార్యక్రమంలో గోవిందరావుపేట బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు లకావత్ నరసింహ నాయక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు తాటి కృష్ణ లకావత్ చందులాల్ వెలిశాల సరూప ఏలుకుల ధనుంజయ గున్నా చిట్టి మల్ల సమ్మయ్య సిద్ధంశెట్టి లక్ష్మణరావు యలవర్తి శ్రీనివాసరావు తదితర బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# నేడు ముస్లిం సోదరి సోదరుమనులకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు

**బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు తాటి కృష్ణ చిట్టీమల్ల సమ్మయ్య**






**మంగపేట మార్చి 20: జై భీమ్ న్యూస్**

ములుగు జిల్లా మంగపేట మండలంలో ఈ రోజు బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా సీనియర్ నాయకులు తాటి కృష్ణ చిట్టీమల్ల సమ్మయ్య మాట్లాడుతు ముస్లిం సమాజానికి అతి ముఖ్యమైన పండుగ రంజాన్,ఈ సందర్భంగా ముస్లిం సోదరి సోదరిమనులఅందరికి బిఆర్ఎస్ పార్టీ తరుపున రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆ అల్లా దీవెనలు అందరిపై ఉండాలని కిరుకుంటున్నాము ముస్లింలు రంజాన్ పండుగను జరుపుకోనున్నారు. రంజాన్ నెల నేపథ్యంలో ముస్లింలు గత నెల రోజులుగా ఉపవాస దీక్షలు చేస్తు ఈ రోజుతో ముగించుకొని రంజాన్ పండుగ బందుమిత్రులతో ఆత్మీయ మిత్రులతో ప్రేమతో రంజాన్ పండుగను ఘనంగా జరుకుంటూ బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ పండుగ సామరస్యానికి, సహృద్భవానికి, సర్వమానవ సమంత్వానికి, కరుణకు, దాతృత్వానికి, ప్రత్యేకంగా అభివర్ణించారు.

# ఉగాది పర్వదినాన గ్రామాభివృద్ధికి సంకల్పం

**నల్లబెల్లి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో పూజలు**
**పంచాంగ శ్రవణంతో నూతన ఆరంభం**

**మార్చి 20 జైభీమ్ ప్రతినిది: (వరంగల్ /వర్ధన్నపేట)**

శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని నల్లబెల్లి గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో గ్రామ అభివృద్ధి కోసం ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. నూతన సంవత్సర ప్రారంభాన్ని శుభప్రదంగా ఆరంభించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పంచాంగ శ్రవణం నిర్వహించడంతో పాటు ఆశీర్వాద వచనాలు వినిపించారు. గ్రామ ప్రజల శ్రేయస్సు, అభివృద్ధి కోసం ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జక్కి అనిత శ్రీకాంత్, ఉప సర్పంచ్ మేకల దేవేందర్, వార్డు సభ్యులు దుగ్యాల వాసుదేవరావు, బిర్రు రేణుక, మహమ్మద్ జమీలాభి అబాకర్, తంగెళ్ల శ్రావణి రాంబాబు, గ్రామ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

## అంబేద్కర్ కోనసీమ జిల్లాలో కుల వివక్ష

**చనిపోయిన ఎస్సీ వ్యక్తి శవాన్ని తమ ఇళ్ల ముందు నుంచి వెళ్లనీయకుండా అడ్డుకున్న అగ్రవర్ణాల వ్యక్తులు**



**(విజయవాడ జై భీమ్ న్యూస్)**

రెండు సామాజిక వర్గాల మధ్య ఘర్షణ.. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన పి.గన్నవరం మండలం కందాలపల్లిలో బయటపడిన కుల వివక్ష ఎస్సీల కోసం వేసిన ఎస్సీ సబ్ ప్లాన్ రోడ్డుపై ఎస్సీలను వెళ్ళనీయక పోవడంపై ఆందోళన చివరకు పొలాల్లోంచి శవాన్ని తీసుకువెళ్లిన ఎస్సీలుఅంబేద్కర్ నగర్‌లో ఉద్రిక్తత.. మరణంలోనూ వివక్ష చూపడంపై ఎస్సీల స్థానికుల నిరసన ఈనెల 16న గ్రామానికి చెందిన కాట్రు శ్రీనివాస్ మృతి.. అంతిమ యాత్రను అంబేద్కర్ నగర్ నుంచి ప్రధాన రోడ్డుపైకి తీసుకు వెళ్తుండగా అడ్డుకోవడంతో మొదలైన గొడవ అంతిమ యాత్రలో ఇలాంటి అడ్డంకులు సృష్టించడంపై ఎస్సీ సామాజిక వర్గీయులు ఆగ్రహం ఆందోళనకు దిగిన ఎస్సీ సామాజిక వర్గ నేతలు, ఘటనకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్. ఘటనకు పాల్పడిన 10 మందిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు.

## పర్వతగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంపై కలెక్టర్ ఆకస్మిక తనిఖీ





**వరంగల్ జిల్లా / పర్వతగిరి, 20 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

వరంగల్ జిల్లాలోని పర్వతగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శుక్రవారం ఆకస్మికంగా సందర్శించి, వైద్య సేవల అమలుపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ తనిఖీలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావు కలెక్టర్‌తో కలిసి పాల్గొన్నారు. ఆసుపత్రిలోని ఓపీ రిజిస్టర్, సిబ్బంది హాజరు నమోదు పుస్తకాలు, ఔషధ నిల్వలు, అలాగే ఆసుపత్రి పరిసరాలను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పలు ముఖ్య సూచనలు చేశారు. ఆసుపత్రి పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని, విధుల్లో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని స్పష్టం చేశారు. ప్రజల్లో వివాహ వయస్సుపై అవగాహన పెంచి బాల్య వివాహాలను నిరోధించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో శిథిలావస్థలో ఉన్న భవనాలను తొలగించేందుకు అవసరమైన అనుమతులు పొందిన వెంటనే వాటిని తొలగించాలని అధికారులకు ఆదేశించారు. గ్రామ సచివాలయ సిబ్బంది ద్వారా పరిసరాల పరిశుభ్రతను నిరంతరం నిర్వహించాలని తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావు మాట్లాడుతూ, కలెక్టర్ ఆదేశాల మేరకు సూచించిన పనులను త్వరితగతిన పూర్తి చేస్తామని తెలిపారు. ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్దేశించిన లక్ష్యాలను సమయానుకూలంగా సాధిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ చిదురు శంకర్, వైద్యాధికారులు డాక్టర్ ఉదయ్ రాజ్, డాక్టర్ మౌనికతో పాటు రెవెన్యూ, పంచాయతీరాజ్, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## అత్తింటి వేధింపులు భరించలేక యువతి ఆత్మహత్య - భర్తపై క్రిమినల్ కేసు

**హసన్ పర్తి, 20 మార్చి 2026(జై భీమ్ క్రైమ్ న్యూస్)**

హనుమకొండలో అత్తింటి వేధింపులు తాళలేక ఓ వివాహిత యువతి ఆత్మహత్యకు పాల్పడిన విషాద ఘటన వెలుగులోకి వచ్చింది. ఈ ఘటనపై పోలీసులు క్రిమినల్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... వివాహం అనంతరం యువతి అత్తింటి వేధింపులకు గురవుతూ వస్తోంది. ఈ వేధింపుల కారణంగా ఆమె తీవ్ర మనస్తాపానికి లోనై చివరికి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తోంది. మృతికి ముందు తనపై జరుగుతున్న వేధింపుల గురించి భర్తకు పలుమార్లు తెలిపినా ఎలాంటి మార్పు రాలేదని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఈ సంఘటనపై బాధితురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు భర్తపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ఆధారాలు సేకరించి, మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ కేసుకు సంబంధించి పూర్తి వివరాలను ఇన్స్పెక్టర్ చేరాలు వెల్లడించారు. అత్తింటి వేధింపుల కోణంలో అన్ని అంశాలను పరిశీలిస్తూ దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# ఐస్‌క్రీమ్ బండ్లకు నో ఎంట్రీ

**పిల్లల ఆరోగ్యం కోసం గ్రామం వినూత్న నిర్ణయం**

**మహబూబాబాద్ జిల్లా/ గూడూరు, 20 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

పిల్లల ఆరోగ్యాన్ని కాపాడేందుకు మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలోని ఓ గ్రామం వినూత్న నిర్ణయం తీసుకుని రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. గ్రామంలోకి ఐస్‌క్రీమ్ ఆటోలు, ఐస్‌క్రీమ్ బండ్లకు పూర్తిగా ప్రవేశాన్ని నిషేధిస్తూ గ్రామ పెద్దలు బ్యానర్లు ఏర్పాటు చేశారు. గ్రామంలోని ప్రధాన వీధులు, పాఠశాలల సమీప ప్రాంతాల్లో ఐస్‌క్రీమ్ బండ్లకు ప్రవేశం లేదు అనే హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం ద్వారా ఈ నిర్ణయాన్ని కట్టుదిట్టంగా అమలు చేస్తున్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు అధికంగా ఐస్‌క్రీమ్‌లు తినడం వల్ల జలుబు, గొంతు సమస్యలు, ఇతర ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని గ్రామ పెద్దలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో గ్రామ సభలో చర్చించి, ఐస్‌క్రీమ్ బండ్లు గ్రామంలోకి రాకుండా నిషేధం విధించారు. ఈ నిషేధాన్ని ఎవరైనా ఉల్లంఘించి గ్రామంలోకి ఐస్‌క్రీమ్ బండి తీసుకొస్తే రూ.5,000 జరిమానా విధిస్తామని స్పష్టం చేశారు. గ్రామ ప్రజలు కూడా ఈ నిర్ణయానికి పూర్తి మద్దతు తెలుపుతూ, పిల్లల ఆరోగ్యమే ప్రాధాన్యమని పేర్కొంటున్నారు. అయితే కొంతమంది ఈ నిర్ణయంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నప్పటికీ, గ్రామ అభివృద్ధి మరియు ఆరోగ్య పరిరక్షణ కోణంలో ఇది సరైన నిర్ణయమని చాలా మంది భావిస్తున్నారు. ఇప్పటికే గ్రామంలో ఏర్పాటు చేసిన ఈ బ్యానర్ల ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతూ హాట్ టాపిక్‌గా మారాయి.




నేటి పరిస్థితుల్లో పిల్లల ఆరోగ్యంపై పెరుగుతున్న ఆందోళనల మధ్య ఈ గ్రామం తీసుకున్న ఈ వినూత్న నిర్ణయం ఇతర ప్రాంతాలకు కూడా ఆదర్శంగా నిలుస్తుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# తెలంగాణ సాయుధ పోరాట వీరుడు థాన్ నాయక్ ఆశయ సాధన కోసం కృషి చేయాలి

**(కె వి పి ఎస్ )హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మందసంపత్**

**(హనుమకొండ జై భీమ్ న్యూస్)**

ఈరోజు రామ్ నగర్ హనుమకొండ జిల్లా కార్యాలయంలో తండా యోధుడు థాన్ నాయక్ వర్ధంతి సందర్భంగా ఘనమైన నివాళి అర్పించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమానికి కె వి పి ఎస్ జిల్లా అధ్యక్షులు ఓరుగంటి సాంబయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి మందసంపత్ హాజరై మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రలో ఉమ్మడి జిల్లాలోని జనగామ తాలూకా ధర్మపురం ఒక విప్లవ కేంద్రం ఇక్కడ ప్రతి గడ్డి పూస ఆయుధమే ప్రతి తండా ఒక కథనరంగమే 1944 నుండి 51 వరకు జరిగిన తెలంగాణ సాయుధ పోరాట దొరల ఆగడాలపై తిక్కర ధర్మపురం దేవరుప్పుల,మొండ్రాయి ,గ్రామాల్లో దొరల అకృత్యాలకు లంబాడి తండాలే నిలయాల గిరిజనుల అమాయకత్వాన్ని ఆసరా చేసుకొని వారి భూములను లాక్కోవడం స్త్రీలపై ఆకృత్యాలు చేయడం నిత్యకృతంగా ఉండేది అక్కడ నివసించే జాటోత్ హనుమాన్ నాయక్ కుమారులు ఆరుగురు కొండయ్య, సోమ ,సంకు, థాన్ నాయక్, కిషన్ దొరలాఆగడాలపై తిరగబడ్డారు. దేశ్ ముక్ రామచంద్ర రెడ్డి ఉస్కరూ రాఘవ రా పూల భూ అక్రమణ ఎదిరించారు. తమ 80 ఎకరాల మెట్ట 25 ఎకరాల మాగాన్ని భూములను కాపాడుకోవడానికి ఆయుధం పట్టారు. వీరి కేవలం భూమి కోసమే కాకుండా తండాలోని తన గిరిజనులకు భూముల అన్యాయకరతం కాకుండా ప్రాణాలకు తెగించి నిలబడ్డారు అంతేకాకుండా 1946 జూలై 4న కడవెండి దొడ్డు కొమురయ్య అమరుడైన వార్త విన్న థాన్ నాయక్ హృదయం రగిలింది. ఆవేదన ధర్మపురం తండాను యుద్ధరంగంగా మార్చింది. దొడ్డి కొమురయ్య నేలకొరిగిన చేతుల నుండి జారిన ఎర్రజెండాను అందుకున్నాడు 300 మంది నిజాం మిలిటరీ సాగిన యుద్ధం తుపాకులు ఫిరంగులున్న సైన్యాన్ని చూసి గిరిజన బిడ్డలు బెదరలేదు, చెదరలేదు, థాన్ నాయక్ నాయకత్వంలో కేవలం వడిసెలు రాళ్లతో విరంగులు తో పోరాటం చేశారు శత్రువును అడుగు ముందుకు వేయనీయకుండా వడిసెలరాళ్లతోనే వారిని వెనక్కి తరిమికొట్టారు. తాను చూపిన తెగువ తండా బిడ్డలకు ఇచ్చిన ధైర్యం తన వ్యూహరచన గిరిజన పోరాట చరిత్రలో మైలురాయి థాన్ నాయక్ కుటుంబం మొత్తం విప్లవానికి జీవితాలను అర్పించారు. తమ్ముడు సంక్కు నాయకులు చిత్రహింసలు పెట్టి చంపేశారు. మరో తమ్ముడు కిషన్ నాయకుని కేవలం 18 ఏళ్ల వయసులోనే జైలు పాలయ్యాడు పెద్దన్న జోడియ నాయక్, పోలీసులు బంధించి చిత్రహింసలు పెట్టారు. వారి ఇళ్ళను రెండుసార్లు తగలబెట్టిన ఆస్తులను కొల్లగొట్టిన కుటుంబం ఏనాడూ ధైర్యం కోల్పోలేదు భారత సైన్యం ప్రవేశించిన కాలంలో కూడా ఆయన గెరిల్లా పోరాటాన్ని కొనసాగించారు. థాన్ నాయక్ పట్టుకోవడం సాధ్యం కాలేదు కానీ చివరికి ఒక ద్రోహి ఇచ్చిన సమాచారం వల్ల ముండ్రాయి గ్రామంలో ఆయన శత్రువులకు చిక్కగా చిత్ర హింసలు పెట్టి



ఆయనప్పటికీ సైతం బెదరలేదు కటార్ నరసింహారావు అనే దేశ్ముఖ్ బండిని కట్టి శరీరం ముక్కలైపోయే వరకు ఇ డ్చించి చంపాడు 300 మంది మిలటరీ చుట్టుముట్టిన మూడు గంటలు వనికించిన మొండ్రాయి మొనగాడు చావుకు వెనకాడకుండా వేయని తండా యోధులతో శత్రువు పెట్టిన ప్రాణాలు పోతున్న ఆయన పెదవులపై నినందించిన మాటలు కమ్యూనిస్టు పార్టీ వర్ధిల్లాలి ఎర్రజెండా వర్ధిల్లాలి శత్రు అంతం కావాలి. 1950 లో చనిపోయేంతవరకు తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తిని రగిలించిన గిరిజన బిడ్డ మహావీరుడు ఆయన యొక్క ఆశయ సాధనం ముందుకు తీసుకెళ్లినప్పుడు మాత్రమే ఘనమైన నివాళులర్పించిన వాళ్ళం అవుతామని ఆయన అన్నారు ఈ యొక్క కార్యక్రమంలో కెవిపిఎస్ వరంగల్ జిల్లా కన్వీనర్ ఊసిల్ల కుమార్, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు మండరాజ్ రమాదేవి, అనిల్ ప్రణీత తదితరులు పాల్గొన్నారు

## మీనాక్షి నటరాజన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎర్రబెల్లి స్వర్ణ

**హైద్రాబాద్, 20 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

హైదరాబాద్ న్యూ ఎం.ఎల్.ఏ క్వార్టర్స్‌లో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి స్వర్ణ శాలువాతో మీనాక్షి నటరాజన్ ని సత్కరించి గౌరవం తెలియజేశారు. ఈ భేటీ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం, మహిళా కాంగ్రెస్ కార్యకలాపాల విస్తరణ, మహిళల రాజకీయ భాగస్వామ్యం పెంపు వంటి పలు ముఖ్య అంశాలపై వారు చర్చించినట్లు సమాచారం. రాష్ట్రవ్యాప్తంగా పార్టీని మరింత బలోపేతం చేయడానికి మహిళా నాయకత్వం కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా అభిప్రాయాలు వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. మహిళల సాధికారత, గ్రామీణ స్థాయి నుంచి పట్టణాల వరకు మహిళా కాంగ్రెస్ కార్యకర్తల భాగస్వామ్యాన్ని పెంచే దిశగా కార్యాచరణ రూపొందించాలని కూడా ఈ సమావేశంలో చర్చించారు. రాబోయే కార్యక్రమాలపై సమన్వయం చేసుకుంటూ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో పలువురు మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని తమ మద్దతును తెలిపారు. కార్యక్రమం స్నేహపూర్వక వాతావరణంలో కొనసాగింది.



## భద్రాచలం వద్ద గోదావరిలో ఐదుగురు ఇంజనీరింగ్ విద్యార్థులు గల్లంతు - ముగ్గురు మృతదేహాలు లభ్యం

**భద్రాచలం, 20 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

భద్రాచలం సమీపంలోని గోదావరి నదిలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. స్నానానికి వెళ్లిన ఇంజనీరింగ్ విద్యార్థుల్లో ఐదుగురు గల్లంతు కావడం కలకలం రేపింది. ఈ ఘటన తెలంగాణ--ఆంధ్రప్రదేశ్ సరిహద్దు ప్రాంతంలో జరిగింది. ఆంధ్రప్రదేశ్‌లోని ఏలూరు జిల్లా కుక్కునూరు మండల పరిధిలో గోదావరి నదికి స్నానానికి వెళ్లిన ఏడుగురు విద్యార్థులు శుక్రవారం మధ్యాహ్నం నదిలోకి దిగారు. ఈ సమయంలో ప్రవాహం ఎక్కువగా ఉండటంతో ఐదుగురు విద్యార్థులు గల్లంతయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని గజ ఈతగాళ్లతో కలిసి గాలింపు చర్యలు ప్రారంభించారు. ఇప్పటివరకు ముగ్గురు విద్యార్థుల మృతదేహాలు లభ్యమయ్యాయి. ఇంకా ఇద్దరి కోసం గాలింపు కొనసాగుతోంది. మృతుల్లో భద్రాచలానికి చెందిన శ్రీకర్, అభిరామ్, అలాగే ఉయ్యూరు ప్రాంతానికి చెందిన నవదీప్ ఉన్నట్లు అధికారులు గుర్తించారు. మిగిలిన వారిలో సతీష్ (మదనపల్లి), తేజజ్ఞ (ఉయ్యూరు) గల్లంతైనవారిగా గుర్తించారు. ఇదిలా ఉండగా, భద్రాచలానికి చెందిన ఇద్దరు విద్యార్థులతో పాటు అమరావతిలోని ఓ ఇంజనీరింగ్ కాలేజీలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఈ విద్యార్థులు వారాంతపు సెలవుల సందర్భంగా భద్రాచలానికి వచ్చారు. ఘటనాస్థలంలో తమ పిల్లల మృతదేహాలను చూసి కుటుంబ సభ్యులు గుండెలవిసేలా రోదించడం హృదయ విదారకంగా మారింది. ఈ ఘటనతో ప్రాంతంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.



# వాట్సాప్‌లో 'గ్యాస్ బిల్ ఏపీకే' మోసం

**ప్రజలకు కేంద్రం అలర్ట్, అప్రమత్తంగా ఉండాలని సూచన**



**హైదరాబాద్, 20 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

ఎల్పీజీ గ్యాస్ బుకింగ్ పేరుతో కొత్త తరహా సైబర్ మోసాలు దేశవ్యాప్తంగా వెలుగులోకి రావడంతో కేంద్ర ప్రభుత్వం ప్రజలను అప్రమత్తం చేసింది. ముఖ్యంగా 'గ్యాస్ బిల్ అప్డేట్ ఏపీకే' వంటి అనుమానాస్పద ఫైల్స్‌ను వాట్సాప్ ద్వారా పంపిస్తూ వినియోగదారులను మోసం చేయడానికి సైబర్ నేరగాళ్లు ప్రయత్నిస్తున్నారని గురువారం విడుదల చేసిన ప్రకటనలో హెచ్చరించింది. అధికారుల ప్రకారం, ఈ తరహా ఫైల్స్‌ను డౌన్‌లోడ్ చేసి ఇన్‌స్టాల్ చేస్తే మొబైల్‌లోని వ్యక్తిగత సమాచారం, బ్యాంకు ఖాతా వివరాలు, ఓటీపీలు వంటి సున్నితమైన డేటా సైబర్ నేరగాళ్ల చేతికి వెళ్లే ప్రమాదం ఉంది. దీంతో ఆర్థిక నష్టం వాటిల్లే అవకాశం ఉందని స్పష్టం చేశారు. అందువల్ల, ఎటువంటి అనుమానాస్పద లింకులు, ఏపీకే ఫైల్స్‌ను ఓపెన్ చేయకూడదని, గుర్తు తెలియని నంబర్ల నుంచి వచ్చే సందేశాలను వెంటనే డిలీట్ చేయాలని సూచించారు. గ్యాస్ బుకింగ్, బిల్ చెల్లింపులు వంటి సేవల కోసం కేవలం అధికారిక వెబ్‌సైట్లు, మొబైల్ యాప్స్ లేదా గుర్తింపు పొందిన సేవా కేంద్రాలనే ఉపయోగించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వాట్సాప్, సోషల్ మీడియా ద్వారా వచ్చే అప్రమత్తం లేని ఆఫర్లు, అప్డేట్స్‌పై నమ్మకం ఉంచవద్దని హెచ్చరించారు. ఇక గ్యాస్ సరఫరా విషయంలో ఎలాంటి అంతరాయం ఉండదని కేంద్రం స్పష్టం చేసింది. దేశవ్యాప్తంగా ఎల్పీజీ సరఫరా నిరంతరాయంగా కొనసాగేందుకు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలతో సమన్వయం చేసుకుంటూ అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపింది. గ్యాస్ కొరతపై వస్తున్న వదంతులను ప్రజలు నమ్మవద్దని, ఆందోళనతో అవసరం లేకుండా సిలిండర్లు బుక్ చేసుకోవద్దని కోరింది. సరఫరా సవ్యంగా కొనసాగేందుకు బుకింగ్ వ్యవధిని కూడా సవరించారు. పట్టణ ప్రాంతాల్లో 25 రోజులకు ఒకసారి, గ్రామీణ ప్రాంతాల్లో 45 రోజులకు ఒకసారి గ్యాస్ బుకింగ్ చేసుకునేలా మార్పులు చేశారు. దీని ద్వారా అవసరానికి మించి నిల్వలు చేసుకునే పరిస్థితి తగ్గుతుందని అధికారులు పేర్కొన్నారు. అదేవిధంగా, గ్యాస్‌పై ఒత్తిడి తగ్గించేందుకు కిరోసిన్, బొగ్గు వంటి ప్రత్యామ్నాయ ఇంధనాలను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. పట్టణాల్లో పీఎన్‌జీ (పైప్డ్ నేచురల్ గ్యాస్) కనెక్షన్లను ప్రోత్సహించాలని రాష్ట్రాలకు సూచించారు. మొత్తానికి, గ్యాస్ సరఫరాపై ఎలాంటి సమస్య లేదని కేంద్రం భరోసా ఇస్తూనే, సైబర్ మోసాల విషయంలో ప్రజలు మరింత జాగ్రత్తగా ఉండాలని పునరుద్ఘాటించింది.


## హనుమకొండలో చైన్ స్నాచింగ్ - మహిళ నుంచి మూడు తులాల బంగారం లూటీ



**హన్మకొండ, 20 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

నగరంలో మరోసారి చైన్ స్నాచింగ్ ఘటన చోటుచేసుకుని ప్రజల్లో ఆందోళన కలిగించింది. హనుమకొండలోని కేఎల్ఎన్ రెడ్డి కాలనీలో నివసిస్తున్న మోడం స్వప్న (37) శుక్రవారం మధ్యాహ్నం సుమారు 3:15 గంటల సమయంలో తన నివాసం నుంచి మగ్గం వర్క్‌షాప్‌కు వెళ్తుండగా ఈ ఘటన జరిగింది. గుర్తుతెలియని ఇద్దరు దుండగులు బైక్‌పై వచ్చి, ఆమె మెడలో ఉన్న సుమారు మూడు తులాల బంగారు పుస్తెల తాడును లాక్కొని వేగంగా పరారయ్యారు. ఘటనతో బాధితురాలు ఒక్కసారిగా షాక్‌కు గురైంది. సమాచారం అందుకున్న సుబేదారి పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. సుబేదారి ఇన్స్పెక్టర్ ఎం. రంజిత్ కుమార్ పర్యవేక్షణలో నిందితులను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలు గాలింపు చర్యలు చేపట్టినట్లు సమాచారం. నగరంలో వరుసగా జరుగుతున్న చైన్ స్నాచింగ్ ఘటనల నేపథ్యంలో పోలీసులు అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు.

## లక్ష పుష్పార్చనతో భద్రకాళీ అమ్మవారి ఆలయంలో ఘనంగా నవరాత్రి ఉత్సవాలు





**వరంగల్, 20 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

చరిత్ర ప్రసిద్ధిగాంచిన వరంగల్ మహానగరంలోని శ్రీ భద్రకాళీ దేవస్థానంలో శ్రీ పరాభవ నామసంవత్సర ఉగాది సందర్భంగా ప్రారంభమైన వసంత నవరాత్రి మహోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. మార్చి 19 నుండి ప్రారంభమైన ఈ ఉత్సవాలు మార్చి 27 వరకు అత్యంత వైభవంగా నిర్వహించబడుతున్నాయి. ఉత్సవాల రెండో రోజు అయిన శుక్రవారం, ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం సుప్రభాత సేవ, నిత్యాహ్నికం అనంతరం అమ్మవారికి లక్ష లిల్లీ పూలతో లక్ష పుష్పార్చన నిర్వహించారు. ఈ కార్యక్రమం భద్రకాళి శేషు ఆధ్వర్యంలో ముఖ్య అర్చకులు వెంకటనాగరాజ శర్మలు, వేద విద్యార్థుల సమక్షంలో జరిగింది. ఈ లక్ష పుష్పార్చనకు వరంగల్‌కు చెందిన ప్రముఖ వ్యాపారులు సురినేని నవీన్‌రావు, నీరజ దంపతులు ఉభయదాతలుగా వ్యవహరించారు. శుక్రవారం కావడంతో పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. వసంత నవరాత్రి సందర్భంగా నిర్వహిస్తున్న లక్ష పుష్పార్చన కార్యక్రమాన్ని భక్తులు దర్శించుకొని అమ్మవారి అనుగ్రహం పొందాలని దేవస్థానం కార్యనిర్వహణాధికారి రామల సునీత తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, గాండ్ల స్రవంతి, పాలడుగుల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుపై రోజా నిప్పులు..

**బీఆర్ నాయుడుపై విమర్శలు**

**విజయవాడ, జై భీమ్ న్యూస్**

ముఖ్యమంత్రి చంద్రబాబు పంచాంగ శ్రవణం సాక్షిగా ప్రజలకు అబద్ధాలు చెప్పారని మాజీ మంత్రి, వైసీపీ నాయకురాలు ఆర్కే రోజా మండిపడ్డారు. ప్రజలు సంతోషంగా ఉన్నారన్న సీఎం చంద్రబాబు వ్యాఖ్యలపై ఆమె ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను తుంగలో తొక్కిందని దుయ్యబట్టారు. 18 ఏళ్లు దాటిన ప్రతి మహిళకు నెలకు రూ. 1,500 ఇస్తామన్న హామీ ఏమైంది? అది కేవలం ఓట్ల కోసమేనా? అని ఆమె ప్రశ్నించారు. రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, గత జగనన్న పాలనలో రైతులు, పేదలు ఎలా సంతోషంగా ఉన్నారో ప్రజలందరికీ తెలుసని ఆమె గుర్తు చేశారు. నెలకు రూ. 3,000 నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి యువతను నట్టేట ముంచారని, రాష్ట్రంలో నిరుద్యోగులు, రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే సమయంలో, టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు తీరుపై కూడా రోజా విమర్శలు గుప్పించారు. టీటీడీ ఛైర్మన్ పదవి నాకు అన్నం పెడుతుందా, నాకు హైదరాబాద్‌లో చాలా వ్యాపారాలు ఉన్నాయి అని బీఆర్ నాయుడు అన్నారని ఆమె మండిపడ్డారు. "అర్హత లేని వారికి పదవులు ఇస్తే ఇలానే మాట్లాడుతారు. తిరుమల పవిత్రతను దెబ్బతీసేలా ప్రవర్తిస్తున్న బీఆర్ నాయుడు తక్షణమే రాజీనామా చేయాలి. అలాంటి వ్యక్తులను తరిమి తరిమి కొట్టాలి" అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.


## కాజీపేట ట్రాఫిక్ కేసులకు లోక్ అదాలత్‌లో గుడ్ న్యూస్


**తక్కువ జరిమానాతో పూర్తి పరిష్కారం**

**కాజీపేట, 20 మార్చి 2026(జై భీమ్ క్రైమ్ న్యూస్)**

కాజీపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న ట్రాఫిక్ కేసుల పరిష్కారానికి పోలీస్ శాఖ ప్రత్యేక అవకాశం కల్పించింది. ఈ నెల 23-03-2026 సోమవారం నుండి 28-03-2026 శనివారం వరకు హనుమకొండ 2వ తరగతి కోర్టులో నిర్వహించనున్న "నేషనల్ లోక్ అదాలత్"లో డ్రంకెన్ డ్రైవింగ్, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపడం, మైనర్ డ్రైవింగ్ వంటి కేసులను తక్కువ జరిమానాతో పూర్తిగా క్లోజ్ చేసుకునే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో కేసులు ఉన్నవారు తప్పనిసరిగా కోర్టుకు హాజరై తమ కేసులను ముగించుకోవాలని సూచించారు. డ్రంకెన్ డ్రైవింగ్ కేసులు ఉన్నవారు ఆధార్ కార్డు జిరాక్స్, వాహన పత్రాలు తీసుకురావాల్సి ఉండగా, డ్రైవింగ్ లైసెన్స్ కేసులు ఉన్నవారు ఆధార్ కార్డు మరియు మీ సేవలో లైసెన్స్ కోసం దరఖాస్తు చేసిన రసీదు తీసుకురావాలి. మైనర్ డ్రైవింగ్ కేసులకు సంబంధించిన వారు బర్త్ సర్టిఫికెట్ లేదా ఎస్ఎస్సి మెమో సమర్పించాల్సి ఉంటుంది. అదేవిధంగా, 2020 నుండి 2024 మధ్యకాలంలో డ్రంకెన్ డ్రైవింగ్, లైసెన్స్ లేకపోవడం, పెండింగ్ చలాన్లు లేదా ఇతర కారణాలతో కాజీపేట ట్రాఫిక్ పోలీసులచే సీజ్ చేయబడిన ద్విచక్ర వాహనాలు ఉన్నవారు సరైన పత్రాలతో కాజీపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు వచ్చి తమ వాహనాలను తిరిగి పొందవచ్చని పోలీసులు వెల్లడించారు. లోక్ అదాలత్ ద్వారా కేసులు త్వరగా పరిష్కారం కావడంతో పాటు భవిష్యత్తులో చట్టపరమైన ఇబ్బందులు తప్పించుకోవచ్చని అధికారులు పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కాజీపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పి. వెంకన్న, కోర్ట్ పీసీ బి. దయాకర్ విజ్ఞప్తి చేశారు.

## ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలకు జిల్లా విద్యాశాఖ హెచ్చరిక





పత్రికా ప్రకటన

విద్యార్థులను ఇబ్బందులకు గురిచేసే ప్రైవేట్ యాజమాన్యలపై కఠిన చర్యలు : హనుమకొండ జిల్లా విద్యాశాఖాధికారి

జిల్లాలోని అన్ని ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలకు తెలియజేయునది ఏమనగా, విద్యార్థుల యొక్క తల్లి దండ్రుల ఫిరియాదు మేరకు నర్సరీ నుండి. 9వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు ఎస్ఏ-2 (వార్షిక పరీక్ష) పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు హాల్ టికెట్లు జారీ చేస్తూ మరియు హాల్ టికెట్ అనే పేరుతో ఫీజులు కట్టని విద్యార్థులను ఇబ్బందులకు గురిచేయడం, మానసిక ఒత్తిడి కలిగించడం చట్ట రిత్యా మరియు బాలల హక్కులకు విరుద్ధం.

మరియు వేసవి ఎండల తీవ్రత కారణంగా పాఠశాల విద్యాశాఖా రాష్ట్ర సంచాలకుల వారి ఆదేశానుసారం అన్ని పాఠశాలల యాజమాన్యాలు ఈనెల 15 నుండి ఒంటి పూట బడులను నిర్వహించాలని ఆదేశించియున్నారు. ఇట్టి ఆదేశాలను ఉల్లంఘించి రెండు పూటల తరగతులు నడిపితే కఠిన చర్యలు తీసుకోబడును.

అందువలన, అన్ని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ఈ సూచనలను ఖచ్చితంగా పాటించి, విద్యార్థుల వార్షిక పరీక్షలకు ఎటువంటి ఆటంకం కలగకుండా చుసుకోవలెను.

ఈ ఆదేశాలను ఉల్లఘించిన పాఠశాల యాజమాన్యల పై విద్యా శాఖా వారు చట్టపరమైన చర్యలు తిసుకొని వారి పాటశాల అనుమతిని రద్దు చేయడం జరుగును.

**హన్మకొండ, 20 మార్చి 2026 (జై భీమ్ న్యూస్)**

జిల్లాలో అనుమతి లేకుండా ప్రైవేట్ పాఠశాలలు నిర్వహిస్తున్న యాజమాన్యాలపై జిల్లా విద్యాశాఖాధికారి ఎల్.వి. గిరిరాజ్ గౌడ్ కఠిన హెచ్చరికలు జారీ చేశారు. జిల్లాలో కొన్ని ప్రైవేట్ పాఠశాలలు అనుమతి లేకుండా నిర్వహణ కొనసాగిస్తున్నట్లు సమాచారం అందడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. అనుమతి లేకుండా నడుస్తున్న పాఠశాలలపై ఇప్పటికే చర్యలు ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. 9వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు నిబంధనల ప్రకారం ఎన్‌ఓసీ-2 (తాత్కాలిక అనుమతి) లేకపోతే ఆ పాఠశాలలను కొనసాగించరాదని స్పష్టం చేశారు. హాల్ టికెట్లు జారీ చేసే ముందు కూడా పాఠశాలల అనుమతులు తప్పనిసరిగా ఉండాలని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో అన్ని ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు వెంటనే అనుమతులు పొందాలని, లేకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మరోవైపు, అనుమతి లేకుండా నడుస్తున్న పాఠశాలల వివరాలను 15 రోజుల్లోపు సమర్పించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను చేర్పించే ముందు పాఠశాల అనుమతులు పరిశీలించాలని సూచించారు. అనుమతి లేని పాఠశాలల్లో విద్యార్థులను చేర్చడం వల్ల భవిష్యత్తులో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని జిల్లా విద్యాశాఖాధికారి ఎల్.వి. గిరిరాజ్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు.

## బడ్జెట్లో విద్యాశాఖకు తీవ్ర అన్యాయం - ఏబీవీపీ ఆందోళన




**హన్మకొండ, 20 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

రాష్ట్ర బడ్జెట్లో విద్యాశాఖకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆరోపిస్తూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) కాకతీయ యూనివర్సిటీ శాఖ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా బడ్జెట్ కాపీలను తగలబెట్టి తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ కాకతీయ యూనివర్సిటీ కార్యదర్శి మేకల జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ, విద్యాశాఖ మంత్రిగా ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖకు తీవ్ర అన్యాయం చేశారని విమర్శించారు. బడ్జెట్లో ఫీజు రీయింబర్స్‌మెంట్ మరియు స్కాలర్‌షిప్‌లను విడుదల చేయకుండా విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటమాడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విద్యార్థులకు క్షమాపణలు చెప్పాలని, అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌కు సంబంధం లేకుండా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను విడుదల చేసి విద్యార్థుల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉవ్వెత్తున ఎగిసే ఉద్యమాలకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.

## రంజాన్ తోఫా కిట్ల పంపిణీలో వివక్షత

**వడ్లకొండలో పేద ముస్లిం కుటుంబాలకు అందని రంజాన్ తోఫా కిట్లు.**
**అధికారులకు నాయకులకు మేము కనిపించడం లేదా అని ఆవేదన వ్యక్తం చేస్తున్నముస్లింలు**



**జై భీమ్ న్యూస్ పర్వతగిరి**

వడ్లకొండ గ్రామంలో పేద ముస్లిం కుటుంబాలకు ప్రభుత్వం ఆధ్వర్యంలో పంపిణీ చేయాల్సిన రంజాన్ తోఫా కిట్లు అందకపోవడంతో బాధిత కుటుంబాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం పేద ముస్లిం కుటుంబాలకు తోఫా కిట్లు అందిస్తున్నప్పటికీ, తమ గ్రామానికి మాత్రం ఇప్పటివరకు ఒక్క కిట్ కూడా అందలేదని వారు తెలిపారు.గ్రామంలో మొత్తం 13 ముస్లిం కుటుంబాలు నివసిస్తున్నాయని, అయితే అందరికీ రావలసిన రంజాన్ తోఫా కిట్లు ఏవీ అందకపోవడం పట్ల తీవ్ర నిరాశ వ్యక్తం చేశారు. ప్రభుత్వం తమను గుర్తించడం లేదని, ఎన్నికల సమయంలో మాత్రమే ఓటు బ్యాంకుగా చూసి, ఇప్పుడు వివక్షత చూపుతున్నారని ఆరోపించారు.ఈ సమస్యకు మండల అధికారులా, ముస్లిం మత పెద్దలా, స్థానిక నాయకులా ఎవరు బాధ్యత వహించాలో అర్థం కావడం లేదని గ్రామస్తులు పేర్కొన్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
Jai Bheem

# షహీద్ భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా ఏఐవైఎఫ్ యువజనోత్సవాల ప్రారంభం






**వరంగల్ / జై భీమ్ న్యూస్ :**

షహీద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 95వ వర్ధంతి సందర్భంగా ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న యువజనోత్సవాల భాగంగా రూపొందించిన గోడపత్రికను వరంగల్ లోని పోచమ్మ మైదాన్, రాణి రుద్రమదేవి విగ్రహం కేంద్రంలో ఏఐవైఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డా. సయ్యద్ వాలి ఉల్లా ఖాద్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డా. సయ్యద్ వాలి ఉల్లా ఖాద్రి మాట్లాడుతూ, మార్చి 23, 24 తేదీలలో "డ్రగ్స్‌కు నో - స్పోర్ట్స్‌కు యెస్" అనే నినాదంతో యువజనోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ యువజనోత్సవాలలో క్రికెట్, కబడ్డీ, వాలీబాల్ పోటీలు, వ్యాసరచన, చిత్రలేఖనం, ఉపన్యాస పోటీలు, రక్తదాన శిబిరాలు, యువ కవుల-గాయకుల సమ్మేళనం, సాంస్కృతిక కార్యక్రమాలు మరియు ప్రముఖుల సందేశాలు వంటి విభిన్న కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా ఆయన మాట్లాడుతూ, షహీద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లు దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను పణంగా పెట్టి, ఉరికొయ్యలను సైతం లెక్కచేయకుండా బ్రిటిష్ వలస పాలకులపై వీరోచిత పోరాటం చేసి అమరులయ్యారని గుర్తుచేశారు. భవిష్యత్తు తరాలకు స్వేచ్ఛా భారతాన్ని అందించేందుకు వారు చేసిన త్యాగాలు చిరస్మరణీయమని అన్నారు. భగత్ సింగ్ కలలుగన్న సమసమాజం---కుల, మత భేదాలు లేని, ధనిక-పేద తారతమ్యాలు లేని, అవినీతి రహిత సమాజ నిర్మాణం---నేటికీ సాధించాల్సిన లక్ష్యమని తెలిపారు. కానీ నేటి యువత ఆ దిశగా పూర్తిగా పయనించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. యువత చెడు అలవాట్లకు, ముఖ్యంగా డ్రగ్స్ వంటి సామాజిక విపత్తులకు దూరంగా ఉండి, క్రీడలు మరియు సృజనాత్మక కార్యకలాపాల వైపు మళ్లాలని పిలుపునిచ్చారు. మతోన్మాద రాజకీయాలను సమూలంగా ఎదుర్కొని, సెక్యులర్ మరియు ప్రజాస్వామ్య విలువలను కాపాడడం ద్వారానే భగత్ సింగ్ కు నిజమైన నివాళి అర్పించినవారమవుతామని అన్నారు. భగత్ సింగ్ ఆలోచనలు, ఆయన చూపిన దారిలో నడవడం ద్వారా సమాజంలో సానుకూల మార్పులు తీసుకురాగలమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి మస్క సుధీర్, విజయ్, రాజు, మహేష్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కార్యక్రమం ఉత్సాహభరితంగా, యువతలో చైతన్యం నింపేలా సాగింది. షహీద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 95వ వర్ధంతి సందర్భంగా ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న యువజనోత్సవాల భాగంగా రూపొందించిన గోడపత్రికను వరంగల్ లోని పోచమ్మ మైదాన్, రాణి రుద్రమదేవి విగ్రహం కేంద్రంలో ఏఐవైఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డా. సయ్యద్ వాలి ఉల్లా ఖాద్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డా. సయ్యద్ వాలి ఉల్లా ఖాద్రి మాట్లాడుతూ, మార్చి 23, 24 తేదీలలో "డ్రగ్స్‌కు నో -- స్పోర్ట్స్‌కు యెస్" అనే నినాదంతో యువజనోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ యువజనోత్సవాలలో క్రికెట్, కబడ్డీ, వాలీబాల్ పోటీలు, వ్యాసరచన, చిత్రలేఖనం, ఉపన్యాస పోటీలు, రక్తదాన శిబిరాలు, యువ కవుల-గాయకుల సమ్మేళనం, సాంస్కృతిక కార్యక్రమాలు మరియు ప్రముఖుల సందేశాలు వంటి విభిన్న కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా ఆయన మాట్లాడుతూ, షహీద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లు దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను పణంగా పెట్టి, ఉరికొయ్యలను సైతం లెక్కచేయకుండా బ్రిటిష్ వలస పాలకులపై వీరోచిత పోరాటం చేసి అమరులయ్యారని గుర్తుచేశారు. భవిష్యత్తు తరాలకు స్వేచ్ఛా భారతాన్ని అందించేందుకు వారు చేసిన త్యాగాలు చిరస్మరణీయమని అన్నారు. భగత్ సింగ్ కలలుగన్న సమసమాజం---కుల, మత భేదాలు లేని, ధనిక-పేద తారతమ్యాలు లేని, అవినీతి రహిత సమాజ నిర్మాణం---నేటికీ సాధించాల్సిన లక్ష్యమని తెలిపారు. కానీ నేటి యువత ఆ దిశగా పూర్తిగా పయనించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. యువత చెడు అలవాట్లకు, ముఖ్యంగా డ్రగ్స్ వంటి సామాజిక విపత్తులకు దూరంగా ఉండి, క్రీడలు మరియు సృజనాత్మక కార్యకలాపాల వైపు మళ్లాలని పిలుపునిచ్చారు. మతోన్మాద రాజకీయాలను సమూలంగా ఎదుర్కొని, సెక్యులర్ మరియు ప్రజాస్వామ్య విలువలను కాపాడడం ద్వారానే భగత్ సింగ్ కు నిజమైన నివాళి అర్పించినవారమవుతామని అన్నారు. భగత్ సింగ్ ఆలోచనలు, ఆయన చూపిన దారిలో నడవడం ద్వారా సమాజంలో సానుకూల మార్పులు తీసుకురాగలమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి మస్క సుధీర్, విజయ్, రాజు, మహేష్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కార్యక్రమం ఉత్సాహభరితంగా, యువతలో చైతన్యం నింపేలా సాగింది.

## జిల్లా షెడ్యూల్డ్ కులాల సేవా సహకార అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పథకాలు ప్రకటింపు



**హన్మకొండ, మార్చి 20, 2026 (జై భీమ్ న్యూస్)**

2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన జిల్లా షెడ్యూల్డ్ కులాల సేవా సహకార అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో అమలు చేసే పథకాల వివరాలను అధికార యంత్రాంగం విడుదల చేసింది. అర్హులైన ఎస్సీ నిరుద్యోగ యువత ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అధికారులు సూచించారు. ఈ పథకాల కింద ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనం (ఈవి 2- వీలర్)కు రూ.1,00,000, ఎలక్ట్రిక్ త్రిచక్ర వాహనం (ఈవి 3- వీలర్)కు రూ.3,00,000, అలాగే సోలార్ యూనిట్ల ఏర్పాటుకు రూ.3 లక్షల నుంచి రూ.7 లక్షల వరకు యూనిట్ ఖర్చు నిర్ణయించారు. ముఖ్య నిబంధనలు....లబ్ధిదారుల వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో రూ.1,50,000 లోపు, పట్టణ ప్రాంతాల్లో రూ.2,00,000 లోపు ఉండాలి. వయస్సు 21 నుండి 50 సంవత్సరాల మధ్య ఉండాలి (ప్రత్యేక వర్గాలకు 60 సంవత్సరాల వరకు సడలింపు ఉంది). కనీసం 5 ఏళ్ల పాటు ప్రాజెక్ట్‌ను కొనసాగించాలి. అర్హులైన అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాల్సిందిగా అధికారులు తెలిపారు. అవసరమైన ధ్రువపత్రాలు (ఆధార్, కుల ధ్రువీకరణ, ఆదాయ ధ్రువీకరణ మొదలైనవి) సమర్పించాల్సి ఉంటుంది. అనంతరం జిల్లా స్థాయి ఎంపిక కమిటీ ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేస్తారు. ఈ పథకాల ద్వారా ఎస్సీ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం ప్రధాన లక్ష్యమని అధికారులు పేర్కొన్నారు. అర్హులైన అభ్యర్థులు నిర్ణీత గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా పర్యవేక్షణాధికారి కోరారు.

## జిల్లాలో మహిళా శిశు సంక్షేమ కార్యక్రమాలను పటిష్టంగా అమలు చేయాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి**

**హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో మహిళా శిశు సంక్షేమ శాఖ అభివృద్ధి, వివిధ కార్యక్రమాలపై కలెక్టర్ సమీక్షా సమావేశం**



**హన్మకొండ, 20 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

జిల్లాలో మహిళా శిశు దివ్యాంగులు వయో వృద్ధుల సంక్షేమ శాఖ పథకాలు, కార్యక్రమాలను పటిష్టంగా అమలు చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో మహిళా శిశు సంక్షేమ శాఖ అభివృద్ధి, వివిధ కార్యక్రమాల అమలు తీరుపై ఆ శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. జిల్లాలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలు, చిన్నారులు, గర్భిణులు, బాలింతలు, అక్షయ పాత్ర భోజనం, పోషణ్ అభియాన్, పౌష్టిక ఆహారం,భేటీ బచావో.. భేటీ పడావో, అభివృద్ధి పనులు, తదితర అంశాలను ఇంచార్జి జిల్లా సంక్షేమ అధికారి విశ్వజ, ఆయా విభాగాల అధికారులు జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ లోప పోషణ ఉన్న సామ్, మామ్ చిన్నారుల పట్ల ఆరోగ్యవంతంగా, బరువు పెరిగేవిధంగా మహిళా శిశు సంక్షేమ అధికారులు నిరంతర పర్యవేక్షణ చేయాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల భవనాలు ఎక్కడైనా బాగాలేకపోతే స్థానిక ప్రభుత్వ పాఠశాలల్లోకి మార్చేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలన్నారు. జిల్లాలో బాల్యవివాహాలను అరికట్టేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. బాలలకు సంబంధించి ఫిర్యాదుల కోసం ఉన్న చైల్డ్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 1098గురించి విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. బాల్య వివాహాల నిలుపుదల/ నిర్మూలనపై ఈ నెల 26 న పంచాయతీ కార్యదర్శులతో సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో బాలల పరిరక్షణ విభాగం అధికారులు హాజరై బాల్య వివాహాల నిర్మూలనకు అవగాహన కల్పించాలని సూచించారు. అదేవిధంగా సఖీ కేంద్రం సేవలను గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.భేటీ బచావో భేటి పడావో కార్యక్రమానికి సంబంధించి కార్యాచరణను సిద్ధం చేయాలని సూచించారు. దివ్యాంగులు, వయో వృద్ధుల సంక్షేమానికి తీసుకుంటున్న చర్యలను కలెక్టర్ కు వివరించారు. ఈ సమావేశంలో సీడీపీవోలు స్వరూప, ఉమా, ఎక్స్టెన్షన్ ఆఫీసర్ సింధురాణి, ఇంచార్జి డీసీపీవో ప్రవీణ్ కుమార్, ఎఫ్ఆర్ వో రవికృష్ణ, సఖీ కేంద్రం అడ్మిన్ హైమావతి, శిశు గృహ మేనేజర్ మాధవి, చైల్డ్ లైన్ కో ఆర్డినేటర్ భాస్కర్, డీహెచ్ డబ్ల్యూ కో ఆర్డినేటర్ కళ్యాణి, ఐసీడీఎస్ సూపర్వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

## మైనర్‌కు సిగరెట్లు విక్రయం - పాన్ షాప్ యజమాని పై కేసు నమోదు

**వరంగల్, 20 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

మైనర్ విద్యార్థులకు పొగాకు ఉత్పత్తులు విక్రయిస్తున్న పాన్ షాప్‌పై మట్టెవాడ పోలీసులు చర్యలు చేపట్టారు. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం, శుక్రవారం మధ్యాహ్నం మట్టెవాడ పోలీస్ స్టేషన్ సిబ్బంది పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ఏవివి స్కూల్/కాలేజ్ సమీపంలోని పాన్ షాప్ వద్ద ఒక విద్యార్థి సిగరెట్ కొనుగోలు చేస్తున్న విషయం గమనించారు. వెంటనే విద్యార్థిని ఆపి విచారించగా, అతను 16 సంవత్సరాల మైనర్ అని గుర్తించారు. అనంతరం పాన్ షాప్ యజమాని చొల్లేటి రాజును ప్రశ్నించగా, మైనర్‌లకు సిగరెట్లు, బీడీలు, పాన్ మసాలా ఉత్పత్తులు విక్రయిస్తున్నట్లు అంగీకరించాడు. దుకాణంలో తనిఖీలు నిర్వహించిన పోలీసులు వివిధ బ్రాండ్ల సిగరెట్ ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ సుమారు రూ.16,230గా అంచనా వేశారు. ఈ ఘటనపై పాన్ షాప్ యజమాని పై కాట్ప చట్టం-2003 మరియు జువెనైల్ జస్టిస్ చట్టాల కింద కేసులు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. మైనర్‌లకు పొగాకు ఉత్పత్తులు విక్రయించడం చట్టవిరుద్ధమని, ఇటువంటి చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

## విద్యాసంస్థల సమీపంలో పొగాకు విక్రయాలు

**ఇద్దరిపై కేసులు నమోదు**

**పర్వతగిరి, 20 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**



విద్యాసంస్థల పరిసర ప్రాంతాల్లో పొగాకు ఉత్పత్తులను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పర్వతగిరి ఎస్సై బి. ప్రవీణ్ హెచ్చరించారు. వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం అన్నారం గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాల సమీపంలో శుక్రవారం ఎస్సై ప్రవీణ్ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలకు సమీపంలో ఉన్న పాన్ షాపుల్లో పొగాకు ఉత్పత్తులు విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులు --- సుదర్శన్ (72), వెంకటేశ్వర్లు (50) --- పై కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ, 18 సంవత్సరాల లోపు పిల్లలకు పొగాకు ఉత్పత్తులు అమ్మడం చట్టవిరుద్ధమని తెలిపారు. అలాగే విద్యాసంస్థలకు 100 మీటర్ల పరిధిలో పొగాకు విక్రయాలు నిషేధమని, ఉల్లంఘనలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు, వ్యాపారులు చట్టాలను పాటిస్తూ పిల్లల ఆరోగ్యాన్ని కాపాడాలని పోలీసులు సూచించారు.

## ఏపీ మద్యం కేసు..

**ముప్పిడి అవినాశ్ రెడ్డికి రెగ్యులర్ బెయిల్ మంజూరు చేసిన సుప్రీంకోర్టు**


**విజయవాడ, జై భీమ్ న్యూస్**



ఆంధ్రప్రదేశ్ మద్యం కుంభకోణం కేసులో ఏ7 నిందితుడిగా ఉన్న ముప్పిడి అవినాశ్ రెడ్డికి సుప్రీం కోర్టు భారీ ఊరటను కల్పించింది. ఆయనకు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేసింది. రిమాండ్ లో ఉన్న ఆయనను ఇప్పటికే సిట్ మూడు రోజుల పాటు కస్టడీలోకి తీసుకుని విచారించింది. ఈ విచారణలో ఆయన పలు విషయాలను వెల్లడించినట్టు సమాచారం. ఈ కేసులో ముప్పిడి అవినాశ్ రెడ్డి నగదు బదిలీలు, ఆర్థిక నియంత్రణలో కీలక పాత్ర పోషించినట్టు ఆరోపణలు ఉన్నాయి. ఈ మద్యం కేసులో రాజ్ కెసిరెడ్డి ఏ1 నిందితుడిగా ఉన్నారు. ఇప్పటికే ఈ కేసులో పలువురు అరెస్ట్ అయిన సంగతి తెలిసిందే. సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేయడంతో అవినాశ్ రెడ్డి జైలు నుంచి బయటకు రానున్నారు. మరోవైపు, మద్యం విక్రయాల్లో జరిగిన అక్రమాలు, సిండికేట్ల ఏర్పాటు వెనుక ఉన్న అసలు శక్తులను బయటకు తీసేందుకు సిట్ తన విచారణను మరింత వేగవంతం చేసింది.

## అక్షర చిట్‌ఫండ్ ఛైర్మన్ శ్రీనివాసరావు అరెస్ట్

**రూ. కోట్ల మోసం కేసులు వెలుగులోకి**




**ఆదిలాబాద్, 20 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

చిట్‌ఫండ్‌ల పేరిట ప్రజల నుంచి డిపాజిట్లు సేకరించి మోసాలకు పాల్పడిన అక్షర చిట్‌ఫండ్ సంస్థ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ పేరాల శ్రీనివాసరావును పోలీసులు అరెస్టు చేశారు. ఆయనను రిమాండ్‌కు తరలించినట్లు ఆదిలాబాద్ ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. హనుమకొండ జిల్లా వడ్డెపల్లికి చెందిన శ్రీనివాసరావు 2009లో చిట్‌ఫండ్ వ్యాపారం ప్రారంభించి, రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో చిట్టీ స్కీంలను నడిపాడు. ఈ క్రమంలో వందలాది మంది నుంచి భారీ మొత్తంలో డిపాజిట్లు సేకరించినట్లు పోలీసులు తెలిపారు. చిట్టీల గడువు ముగిసిన తర్వాత ఖాతాదారులకు డబ్బులు చెల్లించకుండా తప్పించుకోవడంతో, బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆదిలాబాద్ టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోనే 12 కేసులు నమోదు కాగా, బాధితులకు సుమారు రూ.1.11 కోట్ల మేర చెల్లింపులు చేయాల్సి ఉంది. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో మొత్తం 96 చీటింగ్ కేసులు నమోదయ్యాయి. గత ఆరు నెలలుగా పరారీలో ఉన్న శ్రీనివాసరావును పోలీసులు సాంకేతిక ఆధారాలతో ఆదిలాబాద్‌లో గుర్తించి అరెస్టు చేశారు. కరీంనగర్, ఖమ్మం, వరంగల్, హైదరాబాద్ నగరాల్లో శ్రీనివాసరావుకు చెందిన ఆస్తులను గుర్తించిన పోలీసులు, ఇప్పటికే కొన్ని ఆస్తులను జప్తు చేయగా, మిగతా ఆస్తులను కూడా చట్టపరంగా స్వాధీనం చేసుకునేందుకు చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు.

# కట్టు కాలువ గండి పూడ్చేది ఎవరు..? నీళ్లు వచ్చేది ఎప్పుడు..?





- తగ్గిపోతున్న బోరు బావుల గ్రౌండ్ వాటర్
- వరుస పారకానికి ప్లాన్ వేస్తున్న రైతులు
- రైతుల ఆవేదన- అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం

**జై భీమ్ న్యూస్ పర్వతగిరి**

పర్వతగిరి మండల కేంద్రంలో నిర్మించిన కట్టు కాలువ ప్రస్తుతం రైతులకు ఆశగా కాకుండా ఆందోళనగా మారింది. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 2022 జూన్‌లో ప్రారంభించిన ఈ కట్టు కాలువ పనులు, కల్లెడ గ్రామంలోని ఆవకుంటకు నీరు చేరే విధంగా దాదాపు ?22 లక్షల వ్యయంతో నిర్మించబడింది. భూగర్భ జలాల పెంపు లక్ష్యంగా అవ్వగారి చెరువు నుండి వచ్చే మత్తడి నీటిని వృథా కాకుండా వినియోగించాలనే ఉద్దేశంతో ఈ ప్రాజెక్ట్ చేపట్టారు. అయితే, ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఆర్ ఉ బి రోడ్డుదగ్గర కాలువ తెగిపోవడంతో పరిస్థితి దయనీయంగా మారింది. గండి పడిన కాలువను ఇప్పటివరకు అధికారులు పట్టించుకోకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. యాసంగి వరి పంట వేసిన రైతులు ప్రస్తుతం పొట్టదశలో ఉన్న పంటలను కాపాడుకోవడానికి ఈ కాలువపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. నీటి కొరతతో ఎండిపోతున్న పొలాలను కాపాడేందుకు రైతులు స్వయంగా ఇసుక బస్తాలతో గండి పూడ్చే ప్రయత్నం చేశారు. కానీ, కాలువ తన పొలంలో ఉందని చెప్పుకుంటూ ఓ వ్యక్తి రైతులను అడ్డుకోవడంతో పాటు, వారు వేసిన బస్తాలను రెండుసార్లు తొలగించిన ఘటన ఉద్రిక్తతకు దారితీసింది. అంతేకాకుండా, కాలువలో ఏర్పాటు చేసిన మోటార్ వైర్లను కూడా కట్ చేయడం రైతుల్లో ఆగ్రహాన్ని రగిలిస్తోంది. మా పంటలు ఎండిపోతున్నాయి... నీళ్లు ఇవ్వకుండా వృథాగా వదిలేస్తున్నారు అంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే గండి పూడ్చి, కాలువ ద్వారా నీరు సరఫరా చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు జోక్యం చేసుకొని సమస్యను పరిష్కరించాలని రైతులు కోరుతున్నారు. గతంలో ఎస్సారెస్పీ కాల్వ ద్వారా కొంకపాక, చౌటపల్లి, వడ్లకొండ గ్రామాల చెరువులు నిండటంతో బొందివాగు పారుతూ రైతులకు ఎంతో ఉపశమనం కలిగిందని వారు గుర్తుచేస్తున్నారు. ప్రస్తుతం కూడా అదే విధంగా చెరువులు నింపి, బొందివాగు ప్రవాహం పునరుద్ధరించాలనీ, రైతుల పంటలను కాపాడాలని ప్రభుత్వాన్ని రైతులు వేడుకుంటున్నారు.

# వర్ధన్నపేటలో 'పురుగుల బియ్యం' కలకలం

-గాయత్రి కిరాణాపై మెరుపుదాడులు
-క్వింటాళ్ల కొద్దీ నాసిరకం ధాన్యం స్వాధీనం
-ప్రజల ఆరోగ్యంతో ఆటలు... ఫుడ్ సేఫ్టీపై తీవ్ర విమర్శలు
-పురుగుల బియ్యం అమ్మకం లాభాల కోసం ప్రజల ప్రాణాలతో చెలగాటం



**మార్చి 20 జైభీమ్ ప్రతినిధి:(వరంగల్ /వర్ధన్నపేట)**

పట్టణ ప్రజల ఆరోగ్యాన్ని పణంగా పెట్టి నాసిరకం ఆహార పదార్థాల విక్రయం చేస్తున్న ఘటన వర్ధన్నపేటలో సంచలనం సృష్టించింది. పట్టణ కేంద్రంలోని గాయత్రి కిరాణా దుకాణంలో పురుగులు పట్టిన, పూర్తిగా పాడైపోయిన బియ్యాన్ని విక్రయిస్తున్నారన్న ఫిర్యాదులపై అధికారులు శుక్రవారం ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో భారీగా నాణ్యతలేని ధాన్యం బయటపడటం కలకలం రేపింది. దుకాణంలో నిల్వ ఉంచిన బియ్యం సంచుల్లో పురుగులు కదలాడుతున్న దృశ్యాలు అధికారులను షాక్‌కు గురి చేశాయి. వినియోగానికి పూర్తిగా అనర్హమైన ఈ బియ్యాన్ని ప్రజలకు విక్రయిస్తున్నట్టు గుర్తించారు. క్వింటాళ్ల కొద్దీ బియ్యాన్ని స్వాధీనం చేసుకుని సంబంధిత శాఖలకు తరలించారు.

**పునరావృతమవుతున్న ఆరోపణలు**

స్థానికుల కథనం ప్రకారం, ఇదే దుకాణంలో గతంలో కూడా కాలం చెల్లిన సరుకులు, నాసిరకం నువ్వులు విక్రయించినట్లు ఆరోపణలు ఉన్నాయి. అప్పట్లో ఫుడ్ సేఫ్టీ అధికారులు నమూనాలు సేకరించినప్పటికీ, కఠిన చర్యలు తీసుకోలేదని ప్రజలు విమర్శిస్తున్నారు. దీంతో నిర్వాహకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 'మా పొలంలో పండించిన బియ్యం' అంటూ తప్పించుకునే ప్రయత్నం దాడుల సమయంలో షాప్ నిర్వాహకులు "ఇది మా పొలంలో పండించిన బియ్యం" అంటూ సమాధానం చెప్పడం స్థానికులను మరింత ఆగ్రహానికి గురి చేసింది. పాడైపోయిన బియ్యాన్ని ఇలా సమర్థించుకోవడం బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని ప్రజలు మండిపడ్డారు.

**షాపులో కాలం చెల్లిన సరుకుల గుట్టు రట్టు**

పరిశీలనలో భాగంగా షాపులోని ఇతర వస్తువుల పరిస్థితి కూడా ఆందోళనకరంగానే కనిపించింది. పలువురు వినియోగదారులు తెలిపిన వివరాల ప్రకారం, కాలం చెల్లిన ప్యాకెట్లు, నాసిరకం ఆహార పదార్థాలు పెద్ద ఎత్తున నిల్వ ఉన్నట్టు గుర్తించారు.

**ఫుడ్ సేఫ్టీపై ప్రశ్నలు**

ఈ ఘటనతో ఫుడ్ సేఫ్టీ అధికారుల పనితీరుపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. గతంలో నిర్వహించిన తనిఖీలు కేవలం 'తూతూ మంత్రం'గా మిగిలిపోయాయని, అందువల్లే ఇలాంటి ఘటనలు పునరావృతమవుతున్నాయని ప్రజలు విమర్శిస్తున్నారు.

**కఠిన చర్యలు తీసుకుంటాం-అధికారులు**

ఈ ఘటనపై స్పందించిన అధికారులు, బాధ్యులపై



చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదంలో పెట్టే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు.

**"నాసిరకం ఆహారం అమ్మితే సహించం" – ప్రజల హెచ్చరిక**

వర్ధన్నపేట ప్రజలు ఏకగళంగా స్పందిస్తూ, నాణ్యత లేని ఆహారం విక్రయించే వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా పర్యవేక్షణను కట్టుదిట్టం చేయాలని కోరుతున్నారు.

# కొత్తగా 2 లక్షల చేయూత పింఛన్లు..

బడ్జెట్‌లో తెలంగాణ సర్కార్ కీలక ప్రకటన

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**


తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని పేదలు, వృద్ధులు, అభాగ్యులకు అండగా నిలుస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. 'చేయూత' పథకం కింద కొత్తగా మరో 2 లక్షల మందికి పింఛన్లు మంజూరు చేయనున్నట్లు ప్రకటించింది. శాసనసభలో 2026-27 వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన సందర్భంగా ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క ఈ తీపి కబురు అందించారు. ఈ నిర్ణయంతో, చాలా కాలంగా కొత్త పింఛన్ల కోసం ఎదురుచూస్తున్న అర్హులకు పెద్ద ఊరట లభించినట్లయింది. తమ ప్రభుత్వం సంక్షేమానికే ప్రథమ ప్రాధాన్యత ఇస్తుందని భట్టి విక్రమార్క ఈ సందర్భంగా స్పష్టం చేశారు. బడ్జెట్ కేవలం అంకెల గారడీ కాదని, క్షేత్రస్థాయిలో ప్రతి పేదవాడికి ప్రయోజనం చేకూరాలన్నదే తమ లక్ష్యమని ఆయన వివరించారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నిరుపేదల కళ్లలో ఆనందం చూడాలన్నదే తమ ప్రభుత్వ తపన అని, ఈ అదనపు పింఛన్ల మంజూరుతో లక్షలాది కుటుంబాల్లో కొత్త వెలుగులు నిండుతాయన్న ఆశాభావం వ్యక్తం చేశారు. కొత్త పింఛన్ల పంపిణీకి ఎలాంటి ఆటంకాలు లేకుండా బడ్జెట్‌లో తగినన్ని నిధులు కేటాయించినట్లు ఆర్థిక మంత్రి తెలిపారు. ఇప్పటికే పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను గ్రామ, వార్డు స్థాయిల్లో అధికారులు క్షుణ్ణంగా పరిశీలిస్తారని చెప్పారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ అత్యంత పారదర్శకంగా ఈ సామాజిక భద్రతా




పింఛన్లను అందజేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో ఇప్పటికే ఉన్న పింఛన్ లబ్ధిదారులకు అదనంగా ఈ రెండు లక్షల మంది చేరనున్నారు. ఈ చేయూత పథకం ద్వారా వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులతో పాటు వివిధ చేతివృత్తుల వారు ఆర్థిక భరోసా పొందనున్నారు. సంక్షేమ పథకాలను పకడ్బందీగా అమలు చేస్తూ, అర్హులైన అందరికీ న్యాయం చేయడమే తమ ప్రభుత్వ ప్రధాన కర్తవ్యమని భట్టి విక్రమార్క పునరుద్ఘాటించారు.

# హైదరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో వ్యవస్థలు

సెక్యూరిటీ గార్డుల దోపిడీ, రోగుల ఆవేదన



**హైదరాబాద్(జై భీమ్ న్యూస్)**

రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అనేక చర్యలు తీసుకుంటున్నప్పటికీ, హైదరాబాద్‌లోని ఒక ప్రభుత్వ ఆసుపత్రిలో పరిస్థితులు దారుణంగా ఉన్నాయని ఆరోపణలు వెలువడుతున్నాయి. ఆసుపత్రిలో పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డులకు కాంట్రాక్టర్లు కనీస వేతనాలు చెల్లించడం లేదని బాధితులు చెబుతున్నారు. పలుమార్లు కాంట్రాక్టులు పొందిన కాంట్రాక్టర్లు గార్డులకు నెలకు కేవలం రూ.8,000 నుంచి రూ.9,000 వరకు మాత్రమే చెల్లిస్తూ వారి శ్రమను దోపిడీ చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఇదే సమయంలో మెట్రో న్యూస్ ప్రతినిధి ఆసుపత్రిని సందర్శించగా, పారిశుద్ధ్య లోపాలు తీవ్రంగా ఉన్నట్లు గుర్తించారు. ఆసుపత్రిలో తాగునీటి సరఫరా సరిగా లేకపోవడం, మరుగుదొడ్లు శుభ్రంగా లేకపోవడం, మురికి పేరుకుపోవడం, దుర్వాసన వ్యాపించడం వంటి సమస్యలతో రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోగులు తమ సమస్యలను బయటపెట్టేందుకు భయపడుతున్నారని, ఆసుపత్రి యాజమాన్యం "ఎవరికి చెప్పినా చికిత్స ఇవ్వం" అంటూ బెదిరింపులకు గురిచేస్తోందని బాధితులు తెలిపారు. ఈ విషయంపై పారిశుద్ధ్య సూపర్వైజర్ అంజనీని సంప్రదించగా, ఆయన మీడియాపై అసభ్యంగా ప్రవర్తించినట్లు సమాచారం. "నువ్వు రిపోర్టర్ అయితే మాకు ఏమి?" అంటూ దుర్భాషలాడినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో బాధితులు రాష్ట్ర ప్రభుత్వం, సంబంధిత అధికారులను తక్షణమే జోక్యం చేసుకుని కాంట్రాక్టర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని, కాంట్రాక్ట్ రద్దు చేసి పారదర్శకంగా కొత్త వారికి అప్పగించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# నల్ల రిబ్బన్లు ధరించి ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల నిరసన

5 నెలల పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలని డిమాండ్




**వరంగల్ (జై భీమ్ న్యూస్)**

జాతీయ ఆరోగ్య మిషన్ (చీఎవీ) కాంట్రాక్ట్ మరియు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు తమకు బకాయి ఉన్న వేతనాలు చెల్లించాలంటూ నిరసన వ్యక్తం చేశారు. ఏఐటీయూసీ ట్రేడ్ యూనియన్ పిలుపు మేరకు శుక్రవారం రంగశయిపేట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు ఉద్యోగులు భోజన విరామ సమయంలో నల్ల రిబ్బన్లు ధరించి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా పట్టణ ఆరోగ్య కేంద్రం పబ్లిక్ హెల్త్ మేనేజర్ ఏలుగు సుజాత మాట్లాడుతూ, ఉద్యోగులకు సెప్టెంబర్ నుండి జనవరి వరకు ఐదు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, అన్ని ఉద్యోగులకు క్యాడర్ ఫిక్సేషన్ చేయాలని, ప్రతి నెల 5వ తేదీన వేతనాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇంకా, ఈ నెల 28 మార్చి 2026 లోపు అన్ని పెండింగ్ వేతనాలు చెల్లించకపోతే, మార్చి 29న హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద మహాధర్నా చేపడతామని ప్రభుత్వం పై ఉద్యోగులు హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో ఫార్మసీ ఆఫీసర్ సతీష్ కుమార్, నర్సింగ్ ఆఫీసర్లు సుమలత,రజిత, గౌస్ పాషా, లక్ష్మీబాయి తదితరులు పాల్గొన్నారు.

# ఇది నిరుద్యోగులను వంచించడమే..

**విజయవాడ, జై భీమ్ న్యూస్**

ఉగాది పర్వదినం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేసిన జాబ్ క్యాలెండర్‌పై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కేవలం 10,060 పోస్టులతో క్యాలెండర్ విడుదల చేసి, నిరుద్యోగ యువతను నమ్మించి నయవంచన చేశారని ఆమె ఆరోపించారు. రాష్ట్రంలో లక్షల సంఖ్యలో ఖాళీలుంటే, ప్రభుత్వం ప్రకటించిన పోస్టుల సంఖ్య "ఖాళీలు బారెడు.. నోటిఫికేషన్లు చారెడు" అన్నట్లుగా ఉందని ఎద్దేవా చేశారు. ఉగాది రోజున సీఎం చంద్రబాబు 10,060 పోస్టుల భర్తీకి జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేశారు. మే 15 నుంచి అక్టోబరు వరకు ఈ నియామకాలు పూర్తి చేస్తామని, ఇకపై ప్రతి ఏటా ఉగాదికి క్యాలెండర్ ఇస్తామని ప్రకటించారు. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు సృష్టిస్తామన్న హామీని నెరవేరుస్తామని స్పష్టం చేశారు. అయితే, ప్రభుత్వ ప్రకటనపై షర్మిల ఘాటుగా స్పందించారు. "కొండంత రాగం తీసి కూసంత పాట పాడినట్లు" కూటమి ప్రభుత్వ తీరు ఉందని విమర్శించారు. జాబ్ క్యాలెండర్ పేరుతో చంద్రబాబు చేసింది పచ్చి మోసమని, ముష్టి 10 వేల పోస్టులకు షెడ్యూల్ ఇచ్చి గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. రెండేళ్లుగా నిరుద్యోగులను ఊరించి చివరకు ఉసూరుమనిపించారని ఆగ్రహం వ్యక్తం చేశారు.



# ధురంధర్-2పై నటి రమ్య ఆసక్తికర వ్యాఖ్యలు

కన్నడ నటి, రాజకీయ నాయకురాలు రమ్య మరోసారి తన వ్యాఖ్యలతో వార్తల్లో నిలిచారు. బాలీవుడ్ నటుడు రణ్‌వీర్ సింగ్ నటించిన 'దురంధర్-2' చిత్రంపై ఆమె సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ సినిమా తనను తీవ్రంగా నిరాశపరిచిందని, చూస్తున్నంతసేపు నిద్ర వచ్చిందని ఆమె ఎద్దేవా చేశారు. ఈ మేరకు సోషల్ మీడియాలో పెట్టిన పోస్ట్ ప్రస్తుతం వైరల్ అయింది. ఈ నెల 19న విడుదలైన 'దురంధర్-2' చిత్రాన్ని చూసిన అనంతరం రమ్య తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. 'ఇది మన సహనానికి పరీక్షలా ఉంది. దయచేసి థియేటర్లో మీ సమయాన్ని, డబ్బును వృథా చేసుకోకండి. ఇది ఓటీటీలో చూడాల్సిన సినిమా,' అని ఆమె పేర్కొన్నారు. దర్శకత్వం, సంభాషణలు, ఎడిటింగ్, నటన, నేపథ్య సంగీతం వంటి అన్ని విభాగాల్లో సినిమా విఫలమైందని విమర్శించారు. 'మార్చి 19న విడుదల తేదీ ఉందని బహుశా చిత్రబృందానికి ఎవరూ చెప్పలేదేమో,' అని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. 'రణ్‌వీర్, నువ్వు ఇంతకంటే బాగా చేయగలవు. దర్శకుడు ఆదిత్య ధర్ జాతీయవాదం, ప్రాపగాండా నుంచి బయటకు రావాలి' అని ఆమె తన పోస్టులో పేర్కొన్నారు.

# ధురంధర్-2 చిత్రానికి రామ్ చరణ్ రివ్యూ

బాలీవుడ్ యాక్షన్ థ్రిల్లర్ 'ధురంధర్ ది రివెంజ్' చిత్రంపై గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ప్రశంసల



వర్షం కురిపించారు. నిన్న మార్చి 19న విడుదలైన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద మంచి స్పందనతో దూసుకెళుతోంది. ఈ నేపథ్యంలో, సినిమా చూసిన అనంతరం చరణ్ సోషల్ మీడియా వేదికగా తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. ఈ చిత్రం చాలా సహజంగా, ఆద్యంతం ఆకట్టుకునేలా, ప్రభావవంతంగా ఉందని పేర్కొన్నారు. దర్శకుడు ఆదిత్య ధర్ ఈ చిత్రాన్ని అద్భుతంగా తెరకెక్కించారని, భావోద్వేగాలను, భారీతనాన్ని చక్కగా మిళితం చేశారని కొనియాడారు. ప్రధాన పాత్రలో నటించిన రణ్‌వీర్ సింగ్ అత్యద్భుతమైన నటన కనబరిచారని, తన తీవ్రతతో ఆద్యంతం ప్రేక్షకులను కట్టిపడేశారని కితాబిచ్చారు. నటులు మాధవన్, సంజయ్ దత్, అర్జున్ రాంపాల్ తమ పాత్రల్లో అద్భుతంగా ఒదిగిపోయారని ప్రశంసించారు. సారా అర్జున్ నటన అద్భుతమని, శాశ్వత్ సచ్‌దేవ్ సంగీతం సినిమా స్థాయిని పెంచిందని వివరించారు. ఇంత మంచి సినిమాను నిర్మించి, భారతీయ సినిమాలో ఒక గొప్ప చిత్రంగా నిలిపినందుకు జియో స్టూడియోస్, జ్యోతి దేశ్‌పాండేలను అభినందించారు. ఈ సందర్భంగా చిత్ర యూనిట్ మొత్తానికి రామ్ చరణ్ తన శుభాకాంక్షలు తెలిపారు.

# ఈ మూడు అక్షరాలకు అర్థం చెప్పిన చిరంజీవి

టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవికి అరుదైన గౌరవం దక్కింది. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన 'గద్దర్ ఫిల్మ్ అవార్డులు 2025' కార్యక్రమంలో ఆయనకు 'ఎన్టీఆర్ జాతీయ పురస్కారం' ప్రదానం చేశారు. ఈ పురస్కారాన్ని అందుకోవడంపై చిరంజీవి తన ఆనందాన్ని, కృతజ్ఞతలను సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. "చరిత్ర కర్తగా నిలిచిన నందమూరి తారక రామారావు గారు... తన పేరుతోనే లలిత కళలను ముందుకు తీసుకుని వెళ్లిన మహా కళాకారుడు. ఎన్టీఆర్ అంటే... చీ నాట్యం, ు తాళం, = రాగం... కళల సమ్మేళనం. తెలుగు సినిమాకు ఉన్న కీర్తిని ఖండాంతరాలకు చేర్చిన మహానుభావుడు. దేవుడు ఎలా ఉంటాడో మనకు తెలియకపోయినా... తాను పోషించిన పాత్రల ద్వారా దేవుడిని మన కళ్ల ముందుంచిన అపూర్వ ప్రతిభావంతుడు. రామారావు గారు జన్మించిందే సినిమాల కోసం అన్నట్టుగా, ఆయన లేని తెలుగు సినిమా ఊహించలేనిది. అలాంటి మహానుభావుని పేరుతో ఉన్న 'ఎన్టీఆర్ నేషనల్ అవార్డు' నాకు లభించడం, నా జీవితంలో గొప్ప గౌరవంగా భావిస్తున్నాను" అంటూ చిరంజీవి ట్వీట్ చేశారు. ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారాన్ని అందించినందుకు తెలంగాణ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, జూపల్లి కృష్ణారావులకు, అవార్డుల జ్యూరీకి చిరంజీవి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.



# 'కేడీ' పాటపై కేంద్రం నిషేధం.. నటి నోరా ఫతేహీపై ఫత్వా జారీ

కన్నడ చిత్రం 'కేడీ: ద డెవిల్'లోని 'సర్కే చునార్ తేరి సర్కే' అనే ప్రత్యేక గీతం దేశవ్యాప్తంగా తీవ్ర వివాదానికి దారితీసింది. ఈ పాటలో నటించిన బాలీవుడ్ నటి నోరా ఫతేహీపై అలీగఢ్‌కు చెందిన 'దారుల్ ఇఫ్తా' అనే ముస్లిం మతపరమైన సంస్థ ఫత్వా జారీ చేసింది. మరోవైపు వెల్లువెత్తుతున్న నిరసనల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఈ పాటపై నిషేధం విధిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ విషయాన్ని కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ లోక్‌సభలో ధ్రువీకరించారు. ఈ పాటలోని సాహిత్యం ఇస్లామిక్ బోధనలకు విరుద్ధంగా ఉందని, ఇటువంటి ప్రదర్శనలు సమాజంలోకి తప్పుడు సందేశాన్ని పంపుతాయని దారుల్ ఇఫ్తా సంస్థ తన ఫత్వాలో పేర్కొంది. ముఖ్యంగా ముస్లిం యువతను ఈ పాట తప్పుదోవ పట్టించేలా ఉందని ఆక్షేపించింది. ఈ నేపథ్యంలోనే నోరా ఫతేహీపై ఫత్వా జారీ చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ వివాదంపై నటి నోరా ఫతేహీ స్పందిస్తూ తన వివరణ ఇచ్చారు. మూడేళ్ల క్రితం ఈ పాటలో నటించేందుకు అంగీకరించానని, సంజయ్ దత్ వంటి దిగ్గజ నటుడితో కలిసి పనిచేసే అవకాశం రావడం, అలాగే ఇది 'నాయక్ నహీ ఖల్ నాయక్ హూ మై' వంటి ఐకానిక్ పాటకు రీమేక్ కావడంతోనే ఒప్పుకున్నానని తెలిపారు. తనకు కన్నడ భాష రాదని, అప్పట్లో చిత్రబృందం చెప్పిన అనువాదం అభ్యంతరకరంగా అనిపించలేదని ఆమె స్పష్టం చేశారు. ఇస్లామిక్ పండితులు ఏదైనా ఒక అంశంపై ఇచ్చే అభిప్రాయం లేదా మతపరమైన తీర్పునే 'ఫత్వా' అంటారు. అయితే, భారత్ వంటి ప్రజాస్వామ్య దేశంలో ఫత్వాలకు ఎలాంటి చట్టపరమైన గుర్తింపు లేదు. ఫత్వా జారీ చేసినంత మాత్రాన పోలీసులు ఎవరినీ అరెస్టు చేయలేరు. అలాగ్ న్యాయస్థానాలు దానిని ఆధారంగా తీసుకోవు. ఇది కేవలం ఒక మతపరమైన అభిప్రాయం మాత్రమే. ఇక్కడ భారత రాజ్యాంగం, దేశ చట్టాలే అత్యున్నతమైనవి. ధ్రువ సర్జా హీరోగా, ప్రేమ్ దర్శకత్వంలో తెరకెక్కిన 'కేడీ: ద డెవిల్' చిత్రం ఏప్రిల్ 30న ప్రేక్షకుల ముందుకు రానుంది.